PRAJASAKTI Regd.No. APREL/2013/62701

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Ongole, Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam and Ananthapuramu

సంపుటి:13 సంచిక:85 | ఒంగోలు, గురువారం 29 జనవరి 2026 | 6+8 పేజీలు వెల:5.50

Vol No | Ongole, Thursday 29 January 2026 | Rs

సిటీ◆



'ఉక్కు'ను దెబ్బతీసే ఉత్తర్వులు

- తీరుమారని విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం
- రొటేషన్ జాబ్ పాలసీతో బెదిరింపులు

2



మహారాష్ట్ర డిప్యూటీ సిఎం

అజిత్ పవార్ దుర్మరణం

- బారామతిలో కుప్పకూలిన విమానం
- ఘటనపై అనేక సందేహాలు

బారామతి : మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత అజిత్ పవార్ బుధవారం ఉదయం పూనే జిల్లాలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారు. ఆయనతో పాటు మరో నలుగురు వున్న ప్రైవేటు విమానంబారామతి ఏరియాలో ఉదయం 8.40గంటలకు ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ కుప్పకూలింది. ప్రైవేటు విమానం పైలట్, కో పైలట్, విమాన అటెండెంట్, అజిత్ పవార్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఒకరు ఈ ప్రమాదంలో మరణించారు. ఫిబ్రవరి 5న మహారాష్ట్రవ్యాప్తంగా జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లో పాల్గొనేందుకు పవార్ ముంబయి నుండి బారామతి బయలుదేరారు. ఆ సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబిలిటీ చాలా తక్కువగా వుందని బహుశా అదే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు చెప్పారు. సమగ్ర దర్యాప్తు తర్వాత అసలు కారణం వెల్లడి కాగలదన్నారు. కాగా, విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో(ఎఎఐబి)కి చెందిన బృందం ఢిల్లీ నుండి బయలుదేరి సంఘటనా స్థలానికి వెళ్లింది. ఉదయం 8.10గంటలకు ముంబయిలో బయలుదేరిన లియర్‌జెట్ 45 విమానం దాదాపుగా 8.45గంటల సమయంలో ఒక్కసారిగా రాడార్ నుండి అదృశ్యమైంది. ఆ తర్వాత కొద్ది నిముషాల వ్యవధిలోనే కూలిపోయింది. విమానంలో పవార్ సహా ఐదుగురూ మరణించారని డిజిసిఎ అధికారులు ధృవీకరించారు. విమానాశ్రయానికి సమీపంలో రెండు ముక్కలుగా విరిగిపడిన విమాన ప్రమాద దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఢిల్లీకి చెందిన చార్టర్ కంపెనీ విఎస్ఆర్‌కు మిగతా 5లో

భూ కేటాయింపులే ప్రధానం

విద్యుత్ ప్రాజెక్టులకు 5975 ఎకరాలు

- మంత్రి మండలి నిర్ణయం
- ఎలక్ట్రిసిటీ డ్యూటీ పెంచేందుకు బిల్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భూ కేటాయింపులే ప్రధానంగా రాష్ట్ర మంత్రిమండలి సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు కేటాయించారు. సోలార్, కాంప్రెస్‌డ్ బయోగ్యాస్(సిబిజి) ప్లాంట్లకు లీజు పద్ధతిలో ఈ కేటాయింపులు చేసినట్లు అధికారికంగా తెలిపారు. మంత్రి మండలి సమావేశ అజెండాలో మొత్తం 32 అంశాలు ఉండగా, వాటిలో 24 అంశాలు భూ కేటాయింపులకు సంబంధించినవే కావడం గమనార్హం. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారథి ఆ



మంత్రివర్గసమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

శాఖ డైరెక్టర్ విశ్వనాథన్‌తో కలిసి విలేకరులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) బిల్లు-2025ను రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎపి ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) ఆర్డినెన్స్-2025 స్థానంలోకి ఇది వస్తుందన్నారు.

గతంలో 6పైసలుగా ఉన్న సుంకాన్ని వైసిపి ప్రభుత్వం రూపాయికి మిగతా5లో

సంస్కరణల ఎక్స్‌ప్రెస్

- పవర్ టెక్నాలజీ హబ్‌గా భారత్
- దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర
- ఇండియా డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- జిఆర్ఎఎంజి చట్టంపై ప్రతిపక్షాల ఆందోళన



ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో వికసిత్ భారత్ లక్ష్యంవైపు దేశం దూసుకుపోతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంస్కరణల్లో భాగంగా అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పిఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామని చెప్పారు . పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. 'పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించాం' అని అన్నారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసమే జిఆర్ఎఎంజి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లతో సేవలు విస్తరించాం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్ల మందికి ఉచిత వైద్య సేవలందిస్తున్నాం. గతేడాది 2.5 కోట్ల మందికి ఉచిత వైద్యం అందించాం. వరి మిగతా 5లో

స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆర్ఎస్ఎస్ ఉత్సవాలు

- వ్యతిరేకించిన ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం, శుక్రవారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనుంది. వీటిని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. విద్యార్థులకు అభ్యంతరకరమైన, రాజ్యాంగ విలువలను కాలరాసేలా విద్యాసంస్థలో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్నకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఆర్ఎస్ఎస్ వంటి సంస్థ కార్యక్రమం చేపట్టడం రాజ్యాంగ, లౌకిక విలువలను తుంగలో తొక్కడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభిప్రాయాలతో ఏమాత్రం సంబంధం లేకుండా ఫీల్డ్ విజిట్ పేరుతో వారిని బయటకు పంపించి యాజమాన్యం ఈ కార్యక్రమానికి అనుమతినిచ్చిందని పేర్కొన్నారు. అకడమిక్ కేలండర్ ప్రకారం తరగతుల తర్వాతే నిర్వహించాల్సిన ఫీల్డ్ విజిట్లను మతోన్మాదుల కార్యక్రమం కోసం ముందుగా జరపడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఐద్వా అఖిల భారత నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

పికె.శ్రీమతి, కొనినిక ఘోష్

కేంద్ర కమిటీలోకి రాష్ట్రం నుండి ఐదుగురికి స్థానం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పికె శ్రీమతి, కొనినిక ఘోస్, కోశాధికారిగా తపసి ప్రహరాజ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభ చివరిరోజైన బుధవారం నూతన జాతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 36 మంది సీనియర్ నాయకులతో ఐద్వా అఖిల భారత నూతన కార్యదర్శి వర్గాన్ని, 109 మందితో కేంద్ర కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కేంద్ర కమిటీలోకి రాష్ట్రం నుండి ఐదుగురికి స్థానం లభించింది. ఇప్పటి వరకు కేంద్ర కమిటీలో ఉన్న డి. రమాదేవి, ప్రభావతి,అలివేలు ఆ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. ఐద్వా అఖిల భారత ఉపాధ్యక్షులుగా సుభాషిణి అలీ, మరియం ధావలే, ఎస్.పుణ్యవతి, యు.వాసుకీ, సుధా సుందరరామన్, జహనారా ఖాన్, కె.కె.శైలజ, సతీదేవి, సుసాన్ కోడి, టికే జైనాబా, కీర్తి సింగ్, రాంపరి, డెబోలినా హెంబ్రామ్, జగమతి సంగ్వాన్, మధు గార్గ్,బృందా దెబ్బర్మ, ప్రమీల, సలీఖా,కార్యదర్శులుగా కృష్ణ రక్షిత్, సిఎస్ సుజాత, ఎన్.సుకన్య, ఆశాశర్మ,



ఐద్వా అఖిల భారత నూతన ప్రధాన కార్యదర్శి కొనినిక ఘోష్, అధ్యక్షులు పికె.శ్రీమతి, కోశాధికారి తపసి ప్రహరాజ్

ప్రాచి హతివ్లేకర్, టిఎన్ సీమా, మల్లు లక్ష్మి, మోనాలిసా సిన్హా, ఎ.రాధిక, స్వప్నా దత్తా, సహాయ కార్యదర్శులుగా దేవి, సవిత, అర్చనా ప్రసాద్, మైత్రీ మిశ్రా, వి.సావిత్రి ఎన్నికయ్యారు. ప్యాట్రన్స్‌గా సీనియర్ నాయకులు బృందాకారత్, రేఖ గోస్వామి, బనాని బిస్వాస్, మాలినీ భట్టాచార్య, రామదాస్‌లను మహాసభ ప్రకటించింది. కేంద్ర కమిటీలోకి రాష్ట్రం నుండి వి.సావిత్రి, కె.శ్రీదేవి, వై.సత్యవతి, షేక్ మస్తాన్‌బీ, శ్యామలకు స్థానం లభించింది. తెలంగాణ నుండి మల్లు లక్ష్మి, ఆర్.అరుణజ్యోతి, పాలడుగు ప్రభావతి, కెవిన్.ఆశాలత, బండి పద్మ లు కేంద్ర కమిటీలో ఉన్నారు.

నంద్యాలలో సిఐటియు రాష్ట్ర మహాసభ

- ఏప్రిల్ 17 నుంచి 19 వరకు నిర్వహణ
- 12న సమ్మెను జయప్రదం చేయండి : సిహెచ్ నర్సింగరావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో ఏప్రిల్ 17, 18, 19 తేదీల్లో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభ జరగనుంది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తెలిపారు. బుధవారం నంద్యాలకు వచ్చిన ఆయన సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సిఐటియు మహాసభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. కార్మిక వర్గంపై ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. దీంతో, వివిధ రంగాల్లో పని చేస్తోన్న కార్మికులు యజమానులకు బానిసలుగా మారవలసి వస్తుందని వివరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనం పెరగడం లేదన్నారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడంలో, వారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపడంలేదని వివరించారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ, ఆశా వంటి స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సెస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా, దీనిని ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో సిఐటియు రాష్ట్ర మహాసభ ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కార్మికుల సమస్యలపై మూడు రోజుల పాటు మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ మిగతా 5లో



అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

రాష్ట్ర సమస్యలపై చర్చలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం భేటీ అయ్యారు. ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన విషయంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అంశాల పై చర్చించారు.

మా మధ్య అర్థవంతమైన చర్చ జరిగిందని, రాష్ట్రంలోని సమస్యలు, ప్రజలకు, పరిపాలనకు సంబంధించిన అనేక ఇతర ముఖ్యమైన విషయాలపై తాము సమగ్రంగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు..

మోడల్ స్టేషన్‌గా పిఠాపురం రైల్వే స్టేషన్

పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్ గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌ను కోరారు. ఆయనతో సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను పవన్ చర్చించారు.. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పిఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్‌ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

- విమానాల తయారీలో స్వయంసమృద్ధి
- మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం

3

గాంధీజీపై వక్రీకరణ దుర్మార్గం

- 'గాంధీజీ సందేశయాత్ర'లో రఘువీరారెడ్డి
- మూడు రోజుల పాటు పాదయాత్ర

2

నిషేధిత భూముల్లో ఎంఎస్ఎంఇలు

- సిఎం చంద్రబాబు ప్రారంభించిన పార్కు కూడా
- ఉమ్మడి ప్రకాశంలో ఏర్పాటు చేసినవన్నీ అంతే
- మాలకొండాపురం వద్ద ప్లాట్లు కేటాయించాక రద్దు చేసుకున్న యజమానులు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కులన్నీ నిషేధిత భూముల్లోనే ఉన్నాయి. ఇవన్నీ 22-ఎ కింద ఉండడంతో ఈ భూముల్లో పరిశ్రమలు పెట్టడానికి వీల్లేదు. ఇవన్నీ ఏదో కారణంతో వివాదాల్లో ఉన్నాయి. వీటిని సజావుగా పరిశీలన చేయకుండా కోట్ల రూపాయల్లో ఖర్చు పెట్టి ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు పేరుతో మౌలిక సదుపాయాలు కల్పించారు. తీరా పరిశ్రమలు పెట్టేందుకు కొందరు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే, అవన్నీ నిషేధిత భూముల్లో ఉన్నట్లు తేలింది. ఇక్కడ పరిశ్రమలు పెట్టడానికి ఏ అనుమతులూ రావు. దీంతో, ఈ భూములను నిషేధిత జాబితాల



తర్లుబాడు మండలం కలుజువ్వలపాడు పరిధిలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కు


నుంచి తొలగించేందుకు ఎపిఐఐసి అధికారులు రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్నారు. జిల్లాలో సగం భూ సమస్యలు ఇవే. 'జిల్లాలో ఖాళీగానే ఎంఎస్ఎంఇ పార్కులు' శీర్షికన 'ప్రజాశక్తి'లో ఈ నెల 24న వచ్చిన కథనానికి స్పందించి ఎపిఐఐసి అధికారులు వివరణ ఇస్తూ, అన్నీ పార్కులూ నిషేధిత భూముల్లో ఉన్నాయని తెలిపారు. అందువల్లే అవి ఖాళీగా ఉన్నాయని వివరణ ఇచ్చారు. వీటిని నిషేధిత భూముల నుంచి విడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎపిఐఐసి జోనల్ మేనేజర్ తెలిపారు. ఆశ్చర్యమేమిటంటే ఇటీవల సిఎం చంద్రబాబు పిసి పల్లి వద్ద ప్రారంభించిన పార్కు కూడా నిషేధిత భూముల్లోనే ఉంది. సిఎం స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభించే తరుణంలో అక్కడి భూమి ఎలాంటి స్వభావం కలిగి ఉంది? రెవెన్యూపరమైన వివాదాలున్నాయా? పేచీలున్నాయా? అనేవి కూడా పరిశీలించకుండా ఎంఎస్ఎంఇ పార్కుకు నిషేధిత భూములు కేటాయించడం వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోంది. కందుకూరు-పామూరు రహదారిలో మాలకొండాపురం వద్ద 55.48 ఎకరాల్లో 356 ప్లాట్లు వేశారు. రోడ్లు, డ్రెయిన్లు, కరెంటు సౌకర్యాలు ఇక్కడ పరిశ్రమలు పెట్టేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు కేటాయింపులు కూడా చేశారు. అయితే, ఈ భూములు నిషేధిత జాబితాలో ఉన్నందున అందరూ రద్దు చేసుకున్నారు. దీనికి సమీపంలో ఇటీవల పిసి పల్లి మండలం పెద ఇర్లపాడు వద్ద 22.13 ఎకరాల్లో మరో పార్కును ఏర్పాటు చేశారు. 98 ప్లాట్లు వేశారు. దీనిని సిఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి. దొనకొండ వద్ద 43.79 ఎకరాల్లో రాగమక్కపల్లి పార్కు ఏర్పాటు చేశారు. 270 ప్లాట్లు వేశారు. ఇక్కడా విద్యుత్తు, రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటు చేశారు. ఈ భూములు కూడా నిషేధిత మిగతా 5లో

సిట్ నివేదిక వచ్చాక చూద్దాం..!

- కల్తీ నెయ్యిపై చంద్రబాబు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కల్తీ నెయ్యి అంశంపై సిట్ నివేదిక వచ్చిన తరువాత అవసరమైన చర్యలు తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నట్లు సమాచారం. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రులతో సిఎం సమావేశమైనప్పుడు ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాలు తెలిసిన సమాచారం మేరకు మంత్రులంతా దాదాపుగా నెయ్యి కల్తీ నిర్ధారణ అయిందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నెయ్యిలో రసాయనాలు కలిపినట్లు తేలిందని వారు సిఎంకు వివరించారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే కల్తీ జరిగినట్లు అధికారులు కూడా స్పష్టం చేశారని, వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్న అప్పన్న ఖాతాలోకి నాలుగున్నర కోట్లు చేరిందని, ఇది కూడా దర్యాప్తులో తేలిందని మంత్రులు వివరించారు. నెయ్యి సరఫరా చేసిన డెయిరీలకు అంత ఉత్పత్తి సామర్థ్యం, పాల సేకరణ సామర్థ్యం కూడా లేదని ముఖ్యమంత్రి దృష్టికి



తీసుకువచ్చారు. ఇప్పుడు వాళ్లు చేసిన తప్పులను మనపై తోసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పైగా తప్పుచేసిన వైవి సుబ్బారెడ్డి తన పేరును ఎఫ్ఐఆర్ నుంచి తొలగించాలని కోర్టును ఆశ్రయించడాన్ని కూడా మంత్రివర్గంలో చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎప్పటి నుంచో వైసిపి నేర ప్రవృత్తి అలాగే ఉంది కదా అని వ్యాఖ్యానించారు. కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులకరాయి వంటి అంశాల్లో కూడా వైసిపి నేతలు అలాగే ప్రవర్తించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సిట్ వేస్తే దానిని కాదంటూ సుప్రీంకోర్టుకు వెళ్లారని, ఇప్పుడు సిబిఐ నేతృత్వంలోని సిట్ కూడా దర్యాప్తు నివేదిక సిద్ధం చేసిందని చంద్రబాబు అన్నారు. నివేదిక అందిన తరువాత పూర్తిస్థాయిలో చర్చించి చర్యలు తీసుకుంటామని సిఎం చెప్పారు.

సబ్జెక్టుతో ముందుకెళ్లండి

ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టే సమయంలో మంత్రులు పూర్తి వివరాలతో సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ఏదిపడితే అది మాట్లాడకుండా నిర్దిష్టమైన సబ్జెక్టుతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. గత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిపై అవిశ్వాసం పెట్టిన సమయంలో అప్పటి సభలో వాస్తవాలు ఎలా బయటపెట్టిందీ చంద్రబాబు సహచర మంత్రులకు వివరిస్తూ ఇప్పుడు కూడా వైసిపి అవాస్తవ ప్రచారాలపై అలాగే రికార్డులపరంగా మాట్లాడాలని సూచించారు.

నేటి నుంచి అరకు ఉత్సవ్

- సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి -అరకులోయ రూరల్
(అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఆంధ్రా ఊటీ అరకులోయలో 'అరకు చలి ఉత్సవం' నేటి గురువారం ప్రారంభం కానుంది. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగే ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక పండగగా నిర్వహిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.ఎనిమిది కోట్లను కేటాయించి, గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేసింది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకలను ప్రారంభిస్తారు.

గిరిజన ప్రాంతాల్లోని 1/70 చట్టం పరిధిలో పర్యాటకాన్ని బలోపేతం చేసే పేరుతో ప్రవేశపెట్టిన సరికొత్త 'హోమ్ స్టే' పాలసీని ఆయన పరిశీలిస్తారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీపూజ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎస్‌పి అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

నేటి నుంచి ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు గురువారం నుంచి ఆదివారం వరకు గుంటూరులోని టిటిడి కల్యాణమండపం, వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరగనున్నాయి. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న రైతాంగ వ్యతిరేక విధానాలు, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి రైతులకు ఎదురవుతున్న సవాళ్లు, గిట్టుబాటు ధరలు దక్కని పరిస్థితులు, కనీస మద్దతు ధరలకు పార్లమెంటులో చట్టం చేయాలన్న డిమాండ్లపై జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించనున్నారు. ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సెమినార్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సమావేశాల సందర్భంగా 14 అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు.

గాంధీజీపై వక్రీకరణ దుర్మార్గం

- 'గాంధీజీ సందేశయాత్ర'లో రఘువీరారెడ్డి
- మూడు రోజుల పాటు పాదయాత్ర



ప్రజాశక్తి-మడకశిర టౌన్

శాంతి, అహింస ద్వారా దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టడంలో కీలకపాత్ర పోషించిన మహాత్మా గాంధీని వక్రీకరించేలా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అత్యంత దుర్మార్గమని సిడబ్ల్యుసి సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో 'గాంధీ సందేశ యాత్ర'ను బుధవారం సత్యసాయి జిల్లాలో ప్రారంభించారు. మూడురోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగనుంది. చివరి రోజు హిందూపురంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. తొలిరోజు మడకశిర నియోజకవర్గం నీలకంఠాపురం గ్రామం నుంచి మొదలైన యాత్ర నీలకంఠాపురం, గోవిందపురం, యు.రంగాపురం మీదుగా మడకశిరకు చేరుకుంది. ఎంపిడిఒ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిద్ధార్థ పాఠశాలలో బహిరంగ సభ నిర్వహించారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. గాంధీని దేశం నుంచి వేరుచేసే కుట్రలను బిజెపి చేస్తోందని విమర్శించారు. గాంధీ సందేశాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తాము పాదయాత్రకు సిద్ధమయ్యామన్నారు. పాదయాత్రలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఎఐసిసి సభ్యులు కెటి.శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కోట సత్యం, మురళీమోహన్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రపంచానికి ట్రంప్ తీరు ఆటంకం

- ఎఐపిఎస్ఒ నాయకులు ఈశ్వరయ్య, వైవి
- జాతీయ కౌన్సిల్ సమావేశాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమెరికా అధ్యక్షులు ట్రంప్ తీరు ప్రపంచానికి ప్రమాదంగా మారిందని



జాతీయ జెండాతో పాదయాత్ర చేస్తున్న ఎన్.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఎఐపిఎస్ఒ) నాయకులు జి ఈశ్వరయ్య, సలహాదారులు వై వెంకటేశ్వరరావు తెలిపారు. విజయవాడలో ఈ నెల 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో జరిగే సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ట్రంప్ తీరుతో ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొందని, ఈ సమయంలో శాంతి కావాలని తాము కోరుతున్నామని తెలిపారు. ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న ఆయన, ఏమి జరిగినా అమెరికా కోసమే జరగాలన్న తీరుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెనిజులా అధ్యక్షులు మదురోను అన్యాయంగా ఎత్తుకెళ్లారని, ఆయిల్ కంపెనీలను దోచుకునేందుకు ఇదంతా చేస్తున్నారని అన్నారు. గతంలో నజీబుల్లా, సద్దాం హుస్సేన్‌ను కూడా ఇలాగే ఎత్తుకెళ్లి హత్య చేశారని పేర్కొన్నారు. క్యూబాపై ఆర్థిక ఆంక్షలు విధించారని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా సమావేశాల తొలిరోజు విజయవాడలో సదస్సు జరగనుందని తెలిపారు.

మోడీ తీరు అన్యాయం : వైవి

ప్రపంచ శాంతి విషయంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న తీరు అన్యాయంగా ఉందని, దేశాలపై యుద్ధాలకు దిగుతున్న ట్రంప్‌ను సమర్థించేలా వ్యవహరిస్తున్నారని ఎఐపిఎస్ఒ సలహాదారు వై వెంకటేశ్వరరావు అన్నారు. ఇటువంటి తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సమావేశాలకు ప్రాధాన్యత ఉందని తెలిపారు. అందులోనూ విజయవాడ వంటి నగరంలో శాంతి సంఘీభావ సంఘం జాతీయ సమావేశాలు జరగడం ఇదే మొదటిశారని పేర్కొన్నారు. దీనికి జాతీయ నాయకులు పల్లవ్‌సేన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆర్ అరుణ్‌కుమార్, సలహాదారు యాదవరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జి ఈశ్వరయ్య హాజరవుతారని తెలిపారు. అలాగే టిడిపి, వైసిపి, కాంగ్రెస్ నుంచి నాయకులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

'ఉక్కు'ను దెబ్బతీసే ఉత్తర్వులు

- తీరుమారని విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం
- రొటేషన్ జాబ్ పాలసీతో బెదిరింపులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కు యాజమాన్యం తీరులో ఏ మాత్రమూ మార్పు రావడం లేదు. కేంద్రంలోని మోడీ సర్కారు దిశానిర్దేశంలో పయనిస్తూ... ఉత్పత్తిని దెబ్బతీసే పద్ధతులు, కార్మికుల్లో నిరంతర ఆందోళన కలిగించే చర్యలను తీవ్రం చేస్తూ ప్లాంట్‌ను నష్టపరిచే స్థితికి తీసుకెళ్తోంది. ఇష్టారాజ్యంగా పాలసీలు తయారు చేసి ఉత్పత్తిని దెబ్బతీసే చర్యలకు ఒడిగడుతోంది. తాజాగా ఉద్యోగులపై పిడుగులాంటి సర్క్యులర్‌ను ఈ నెల 26న యాజమాన్యం విడుదల చేసింది. ఈ జాబ్ రొటేషన్ పాలసీ సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధమైనదంటూ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గడిచిన కొన్ని నెలలుగా ఎలాంటి సర్వీస్ రూల్స్‌నూ విశాఖ ఉక్కులో యాజమాన్యం అమలు చేయడం లేదు. ఉక్కుకు అవసరమైన కోక్, పెల్లెట్స్ వంటి రా మెటీరియల్‌ను బయట మార్కెట్ నుంచే రప్పిస్తూ ఉత్పత్తి వ్యయంపై ప్రభావం చూపే రీతిలో యాజమాన్యం ఇప్పటికే వ్యవహరిస్తోంది. రా మెటీరియల్ కోసం రాష్ట్ర ప్రభుత్వంగానీ, 'కూటమి' ఎంపీలుగానీ ఏ మాత్రమూ నోరుమెదపడం లేదు. దీంతో, ఉత్పత్తి వస్తున్నా నికర రాబడిపై నెగెటివ్ ప్రభావం పడుతోంది. రా మెటీరియల్‌కే డబ్బంతా పోస్తున్నారంటూ కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ప్లాంట్ యాజమాన్యం ఇప్పటికే ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం, 1700 మంది పర్మినెంట్ ఉద్యోగులకు విఆర్ఎస్ ఇవ్వడం చేసింది. దీంతో ఉన్న కార్మికులు, ఉద్యోగులపై పనిభారం పెరిగింది.

ఏమిటీ జాబ్ రొటేషన్ పాలసీ?

ఏదైనా విభాగంలో అధికారులు అవినీతికి పాల్పడినా, ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నా జాబ్ రొటేషన్ పాలసీ ప్రకారం వేరేచోటుకు పంపిస్తారు. కానీ, ఈ నెల 26న యాజమాన్యం తెచ్చిన సర్క్యులర్ ప్రకారం పైవేమీ అవసరం లేదు. మూడేళ్లకోసారి విభాగాలకు ఉద్యోగ, కార్మికులను మార్చేస్తారు. దీనివల్ల కార్మికుడు పని ఒత్తిడికి గురయ్యే అవకాశాలున్నాయి. టెక్నికల్ విభాగాల్లోనూ దీన్ని అమలు చేయాలని చూడడం ప్లాంట్‌ను నష్టపరచనుంది. ప్లాంట్‌లోని ఆపరేషన్స్, ప్రాజెక్ట్స్, కమర్షియల్ ఇలా పలు విభాగాల్లో ఎక్విప్‌మెంట్‌తో పనిచేసే కార్మికులకు అశనిపాతంలా జాబ్ రొటేషన్ పాలసీ ఉందంటూ కార్మికులు, ఉద్యోగులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలు అమలు చేసే సిస్టంను ప్రభుత్వ రంగంలో తేవడం వెనుక 'ప్రైవేటీకరణ' దిశనే సూచిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కక్ష సాధింపు చర్యల్లో భాగమే

ఉక్కు యాజమాన్యం నిరంతరం కక్ష సాధింపులకు దిగుతోంది. బ్లాస్ట్ ఫర్నేస్‌లో పనిచేసే వారిని తీసుకెళ్లి స్టీల్ మెల్టింగ్ షాప్‌లో వేస్తే ఏం ప్రయోజనం. ఆర్థికంగా ప్లాంట్‌ను నిలబెడతామని చెప్పే ప్రభుత్వం, యాజమాన్యం ప్రయోగాలు చేస్తూ నష్టపరుస్తున్నాయి. ఈ నెల 12న జరిగే కార్మిక సమ్మె సందర్భంగా గట్టి నిరసన తెలిపేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు.

-యు.రామస్వామి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు

IN THE COURT OF THE XLI ADDL. CITY CIVIL AND SESSIONS JUDGE AT BENGALURU
F.D.P. No. 109/2024 (CCH-42)

BETWEEN : Smt. K.N. NIRMALA, D/o. Sri. K.Y. Narayana Reddy, W/o. Jayarama Reddy, Aged 64 years, Residing at Aruna Nilaya, No.437, B. Channasandra, Banaswadi Post, Bengaluru-560 043. **...PETITIONER**

AND : Sri. Bhaskar Reddy K.N and others ...RESPONDENTS

SUMMONS TO THE RESPONDENTS No. 7 to 12 BY WAY OF PAPER PUBLICATION

To, **R-7. Sri. A. Rama Reddy,** S/o. A.R. Ashwathanarayana Reddy, Aged about 57 years, R/at No.453, 15th Cross, Lakkasandra Layout, Bengaluru-560 030.

R-8. Sri. Kiran V. S/o. Venugopal Reddy, Aged about 55 years, R/at No. 500/19, 7th Cross, Mahalakshmi Layout, Bengaluru-560 086.

R-9. Sri. Kalyan Kumar Chandra, S/o. Lakshminarayana Chandra, Aged about 57 years,

R-10. Smt. Madhuri Kalyan Chandra, W/o. Kalyan Kumar Chandra, Aged about 55 years, Respondents 9 & 10 are R/at G-1, No. 18, Sandhya Mansion-2, Chennakeshava Layout, St. Thomas Town Post, Bengaluru-560 084.

R-11. Sri. Sathya Sankar G. S/o. Gopalan V. R/at No. 5A, J.M. Residency, 5th Main, K.R. Garden, Murugeshpalya, Bengaluru-560 017.

R-12. Sri. Lakshmi Narayana Kavuri S/o. Chimpiriah, Aged about 55 years, R/at Chintha Gumpalli (Po), KandavaKuduru (Via), Prakasham District, Andhra Pradesh-523181.

Whereas, the petitioner has filed the above petition, against the respondents for Final Decree Proceeding with respect Judgment and Decree in O.S. No. 4060/2004 dated 29-11-2023 against the Respondents on 01-07-2024 before this Hon'ble Court The above petition is posted **on 23-02-2026 at 11 a.m.** The respondents is hereby called upon to appear on that day either in person or through an Advocate and file their objection if any, failing which, the matter will be heard and determined ex-parte.

SCHEDULE

Item No.1 : All that agriculture land and bearing Sy.No.116, measuring 1 acre 19 Guntas (assessed at Rs.7.90) situated at Aralur Village, Varthur Hobli, Bengaluru East Taluk, Bengaluru Rural Dist.

Item No.2 : All that agriculture land and bearing Sy.No.53/2, D measuring 1 acre including kharab (assessed at Rs.1.38 paise) situated at Konappana Agrahara, Begur Hobli, Bengaluru South Taluk, Bengaluru Rural Dist.

Item No.3 : All that part and parcel of house property No.5, situated at Konappana Agrahara, Begur Hobli, Bengaluru South Taluk, bounded on:- East by: Private property, West by: Road, North by: Property of Ananda Reddy and Shamanna Reddy, South by: Ramareddy's Property.

Item No.4 : All that vacant site No.125/31A, measuring 22 X 47, situated at Konappana Agrahara, Begur Hobli, Bengaluru South Taluk, bounded on:- East by: House of K. Shamanna, West by: Property of Rama Reddy, North by: House of Bala Reddy and Back yard, South by: 6ft. Road,

Item No.5 : All that part and parcel of House property No.217/1, measuring 27 X 13, situated at Konappana Agrahara, Begur Hobli, Bengaluru South Taluk, Bengaluru Rural Dist, bounded on:- East by: Village Road, West by: Property of K. Shamanna, North by: K.Y. Ananda Reddy's Property, South by: Property of K. Shamanna.

Given under my hand and the seal of the Court, this day of 24.01.2026.

By order of the Court, Senior Sheristedar, City Civil Court, Bengaluru.

ADVOCATE FOR PETITIONER
VISHWANATH R. HEGDE, Advocate
No.116/6, 1st Floor, 11th Cross,
Next to Union Bank of India, Malleshawram,
Bangalore-560003.

इंडियन बैंक Indian Bank ▲ इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనం** చేసుకున్న సదరు చరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.01-01-2026 నాటికి ఓసిసి ఖాతా నెం.6656735072కు రూ.4,36,15,245/-** (అక్షరాల నాలుగు కోట్ల ముప్పై ఆరు లక్షల పదిహేను వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు టర్మ్‌లోన్ ఖాతా నెం.6656703877కు రూ.41,82,627/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మొత్తం బకాయి రూ.4,77,97,872/- (అక్షరాల నాలుగు కోట్ల డెబ్బై ఏడు లక్షల తొంభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.01.2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర చార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.18-02-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ విష్ణు పివిసి పైప్స్ ఫ్యాక్టరీ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీ మల్లి ప్రసన్న కుమార్, సర్వే నెం.207, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524137. 2) **శ్రీ మల్లి ప్రసన్న కుమార్ (ప్రొప్రయిటర్),** తండ్రి. శ్రీ మల్లి శంకర రావు, డి.నెం. 24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.
హామీదారు : 1) శ్రీమతి మల్లి రజని, భర్త : మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.

DETAILED DESCRIPTON OF THE LIST OF MACHINERY:

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Twin Screw Extruder Model KTS 450 with all standard features like degassing system with vacuum pump/two filters, additional throat pieces, gearbox (European make gear box) safety features, front barrel with HSS sleeve etc, AC drives and B&R touch screen PLC Control	Windsor Machines Limited	NA	2015 assumed and before	TWIN SCREW KTS 450	1	Set
2	Spring Hopper Loader with Vibrating Shieve	NA	NA	2015 assumed and before	NA	1	Set
3	Die Head Model P - 315 Suitable for pipe sizes 110 -315 mm	NA	NA	2015 assumed and before	110-315 MM	1	Set
4	Inserts of 110, 125, 140, 160, 80, 200, 225, 250, 315 mm size on P 315 Die Body (each insert includes one die ring-two mandrels + one pressure callibrator) for 4 kgf & 6 kgf pressure rating - it is having 9 sets	NA	NA	2015 assumed and before	P 315	1	Set
5	Tube Cooling Tank TCT 315/6	NA	NA	2015 assumed and before	NA	2	Set
6	Tube Traction Unit Model TTU-315/4 SERVO	NA	NA	2015 assumed and before	NA	1	Set
7	Tube Cutting Unit TUC 315 with thick thin Device	NA	NA	2015 assumed and before	NA	1	Set
8	Pipe receiving station PRS 400	NA	NA	2015 assumed and before	NA	2	Set
9	High Speed Heater and Cooler Mixer Model HSM 200 R CM 400	Neoplast Engineering Pvt LTd	NA	2015 assumed and before	NA	1	Set
10	125 KVA DG SET	Powerica CUMMINS	CP 125D5P	2015 assumed and before	125KVA	1	No
11	Electrical Panels	NA	NA	2015 assumed and before	VARIOUS RATING AND SIZES	1	Set
12	Air Compressor	Ingersoll Rand	NA	2015 assumed and before	NOT AVAILABLE	2	No

రిజర్వు ధర : రూ.13,12,000/- **ధరావతు : రూ.1,31,200/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB6656703877**

ఆస్థి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 18-02-2026, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కొరకు దయచేసి **PSB Alliance Pvt Ltd** హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220, ఇమెయిల్ support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు **EMD** స్థితి కోసం దయచేసి support.BAANKNET@psballiance.com ను సందర్శించగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220 ను సంప్రదించండి.

బిడ్డర్లు (https://baanknet.com) వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

ఆస్థి తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. : **99591 33534**

తేది : 28.01.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నెల్లూరు ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

इंडियन बैंक Indian Bank ▲ इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనం** చేసుకున్న సదరు చరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం **తేది.01-01-2026 నాటికి ఓసిసి ఖాతా నెం.65946781189కు రూ.22,84,17,444/-** (అక్షరాల ఇరవై రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల పదిహేడు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు టర్మ్‌లోన్ ఖాతా నెం.694678214కు రూ.3,58,26,968/- (అక్షరాల మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మొత్తం బకాయి రూ.26,42,44,412/- (అక్షరాల ఇరవై ఆరు కోట్ల నలభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.01.2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర చార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.18-02-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : 1) మెస్సర్స్ జోషిక పివిసి పైప్స్ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీమతి మల్లి రజని, సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524137. 2) **శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్), భర్త : మల్లి ప్రసన్న కుమార్,** డి.నెం. 24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.
హామీదారులు : 1) శ్రీ మల్లి ప్రసన్న కుమార్ (హామీదారు), తండ్రి. శ్రీ మల్లి శుకర రావు, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002
2) శ్రీ మల్లి ప్రసన్న కుమార్,(మరణించిన శ్రీ మల్లి శుకర రావు గారి చట్టబద్ధ వారసుడు), డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002

DETAILED DESCRIPTON OF THE LIST OF MACHINERY:

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Fully Automatic Micro Processor Extrusion Machine (Uts - 450 Kg/Hr With Equipment)	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
2	Machine - Cutter Alfa Level Uts - 450 & Others	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
3	Die Head P-250 With 110 Mm Die Ring , Mandrel, Sizer And	Unique Machinery, Ahmedabad	Na	2018	P 250 With 110 Mm Die Ring	1	Set
4	Main Panel With Capacitor Panel Of 100 Kvar	Pavani Switch Gears	Na	2018	100 Kvar	1	Set
5	High Speed Heater Cooler Mixer Dhm 250 R- Dcm 600	Digicon Machinery	Na	2018	Dhm 250 R - Dcm 600	1	No
6	Screw Barrel Set Kts 250 & 350	Tirupati Industries	Na	2018	Its 250 & 350	1	Set
7	Plastic Testing Equipment	Kaiser Technic	Na	2018		1	Set
8	Thermoforming Socketing Machinery And Other Parts	Master Preci Tools	Na	2018		1	Set
9	Frp Bottle Type Colling Tower 80 Tr	Chill Equipment	Na		80 Tr	1	Set
10	12 Tr Water Chiller And 30 Tr Cap Plate Heat Exchanger	Vanguard Cool Tech Engineers	Na	2018	12 Tr	1	Set
11	Ups Online	Riello Power India Pvt Ltd	Na	2018	160 Kva	1	Set
12	Printing Equipments With Accessories Etc	Control Print	Na	2018		2	Set
13	High Speed Heater Cooler Mixer With Hopper Loader	Digicon Machinery	Na	2018		1	Set
14	Automatic Servo Control Voltage Stabilizer Model 200 Kva	Consul Neowatt	Na	2018	200 Kva	1	No
15	Ups Online 80 Kva	Consul Neowatt	Na	2018	80 Kva	1	Set
16	Dg Set 250 Kva	Ashok Leyland / Durga Generators	Na	2018	250 Kva	1	Set
17	Thermoforming Socketing Machinery And Other Parts	Maters Prec Tools	Na	2018		1	Set
18	Screw And Barrel Set & Tank Kts 650 & Utr 450	Indo Tech Plastics	Na	2018	Kts 650 & Utr 450	1	Set
19	Extruder Kts 650 Down Stream Line	Windsor Machines Limited	Na	2018	Kts 650	1	Set
20	Extruder Kts 650 Assembly - 28 L/D	Windsor Machines Limited	Na	2018	Kts 650 Assembly - 28 L/D	1	Set
21	Transformer 315 Kva With Out Oltc		Na	2018	315 Kva	1	No
22	Lt Cables	Various Make	Na	2018	Various Rating And Size	1	Lot
23	Lab Equipment	Various Make	Na	2018	Various Rating And Size	1	Set
24	Air Compressor	Ingersollrand	2475d	2018	7.5 Hp	1	Set
25	Air Compressor	Ingersollrand	Na	2018	Na	1	Set
26	Pvc Water Tank	Na	Na	2018	1000L	1	No

రిజర్వు ధర : రూ.54,20,000/- **ధరావతు : రూ.5,42,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- **ఆస్థి ఐడి నెం. : IDIB6594678214**

ఆస్థి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 18-02-2026, ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం గం.02.00 ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కొరకు దయచేసి **PSB Alliance Pvt Ltd** హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220, ఇమెయిల్ support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు **EMD** స్థితి కోసం దయచేసి support.BAANKNET@psballiance.com ను సందర్శించగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220 ను సంప్రదించండి.

బిడ్డర్లు (https://baanknet.com) వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

ఆస్థి తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. : **99591 33534**

తేది : 28.01.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నెల్లూరు ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

- భారత్ గ్లోబల్ ఏవియేషన్ హబ్ కావాలి
- విమానాల తయారీలో స్వయంసమృద్ధి
- మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- ఘనంగా వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం



ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయయ విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పౌర విమానయాన ప్రదర్శన 'వింగ్స్ ఇండియా 2026'ను మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-9 విమానాన్ని ఆవిష్కరించారు. జనవరి 31 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతికతలు, ఎయిర్ షోలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ నాలుగో ఎడిషన్ భారత విమానయాన శక్తిని ప్రపంచానికి చాటుతుందని తెలిపారు.

దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్‌ను గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. రాబోయే పదేళ్లలో భారతదేశాన్ని విమాన తయారీ రంగంలో స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దాలని నిర్దేశించుకుందన్నారు. మరో 10 నుండి 12 ఏళ్లలో పౌర విమానయాన రంగంలో భారత్ ప్రపంచానికే ఎగుమతిదారుగా ఎదిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విమానాల డెలివరీలో ప్రస్తుతం ఎదురవుతున్న అడ్డంకులు తొలగి, కొత్త విమానాల రాకతో దేశీయ విమానయాన రంగానికి భారీ మద్దతు లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

గతంలో విమాన ప్రయాణం ఒక విలాసంగా ఉండేదని ఇప్పుడది సామాన్యుడికి గౌరవప్రదమైన అవసరంగా మారిందన్నారు. ఉడాన్ పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు విమాన సేవలను విస్తరించడమే కాకుండా, ప్రతి 45 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం నిర్మితమయ్యేలా వేగంగా మౌలిక సదుపాయాలను పెంచుతున్నామని వెల్లడించారు.

భారత్‌ను కేవలం విమానాల వినియోగదారుగానే కాకుండా, విమాన విడిభాగాలు, విమానాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ అసలు లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే 20 ఏళ్లలో వేలాది కొత్త విమానాల అవసరం ఉంటుందని, ఆ దిశగా విమానాల నిర్వహణ, లీజింగ్, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో మహిళా పైలట్ల సంఖ్యను 15 శాతం నుండి 25 శాతానికి పెంచుతామన్నారు.

20కి పైగా దేశాలు..

నాలుగు రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో 20కి పైగా దేశాల నుండి సుమారు 3,000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఎయిర్ షోలు, అత్యాధునిక విమానాల ప్రదర్శనలు, సిఇఒ రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా ఏవియేషన్ జాబ్ ఫెయిర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. జనవరి 30, 31 తేదీల్లో సాధారణ సందర్శకులను అనుమతించనున్నారు. దీనికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

అలరించిన విన్యాసాలు..

భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్, బ్రిటన్‌కు చెందిన మార్క్ జెఫరీస్ బృందం అద్భుతమైన విన్యాసాలతో హైదరాబాద్ ఆకాశాన్ని రంగులమయం చేశాయి. ఎయిర్‌షో నిర్వహించే ప్రతీ రోజు నిర్వహించే ఈ విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.



రచయిత్రితో ముఖాముఖి



ప్రతీకాత్మక చిత్రం

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు వేద. నేను అరవింద స్కూల్లో చదువుతున్నాను. ఇటీవల మా పాఠశాల బాలనంద కార్యక్రమానికి రచయిత మాధురి అతిథిగా వచ్చారు. మాధురి గారు 'మధురిమలు' అనే పుస్తకం రాశారు. స్కూలుకి వచ్చినప్పుడు ఆమె, మాతో మమేకమై ఎన్నో అనుభవాలు పంచుకున్నారు. మాతో ముఖాముఖి మాట్లాడారు. ఆమెకి పిల్లలు అంటే ఎంతో ఇష్టం. మేము పెద్దవాళ్లమయ్యాక ఏమవుదాం అనుకుంటున్నామో తెలుసుకొని వాటి గురించి మాట్లాడారు. ఇప్పటి నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. మనం ఎన్నో రకాలుగా కథలను రాయవచ్చని తెలియజేశారు. నిజ జీవితంలో జరిగిన పిల్లవాడు, ఉడత కథను వివరించారు. తన విలువైన సమయాన్ని మాతో గడిపినందుకు మాకు ఎంతో ఆనందం కలిగింది.



– బి.వేద,
8వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి,
గుంటూరుజిల్లా.



పెద్దలకో విజ్ఞప్తి!

ఎప్పుడూ పనులు చేస్తూ ఉండే
తీరిక చిక్కని పెద్దల్లారా ...
చిట్టి పొట్టి బాలల కోసం
చిటికెడు సమయం ఇయ్యండి!


కిలకిల నవ్వే పక్షులము
గణగణ మోగే గంటలము
బుడిబుడి నడకల దివ్వెలము
గలగల పారే వాగులము

అల్లరి ఎంతో చేసెదము
ఆటలు ఎన్నో ఆడెదము
పాటలు ఎన్నో పాడెదము
ప్రశ్నలు ఎన్నో వేసెదము

పిల్లలతో గడపండి
ప్రశ్నలు, పాటలు వినరండి
మీ జ్ఞానం మాకూ పంచండి
ఆనందాలను పెంచండి!

– పెండోట వెంకటేశ్వర్లు, సిద్దిపేట,
94405 24546.

నేను గీసిన బొమ్మ





ఎం.రూప శ్రీ,
5వ తరగతి,
మాస్టర్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూలు,
అంబాపురం
ఎన్టీఆర్ జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'స్త్రీ శక్తి'తో ఆర్థిక స్వావలంబన

- రవాణాశాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారి స్వావలంబన, భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్త్రీ శక్తి పథకం మహిళలకు సంపూర్ణంగా సంతృప్తిని ఇచ్చిందన్నారు. విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లో బుధవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా పరిష్కారం కాని ఆర్‌టిసి సమస్యలను ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. ఈ పథకాన్ని ఇప్పటి వరకు 40 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌టిసికి రూ.1,388 కోట్లు సబ్సిడీని ప్రభుత్వం అందించిందన్నారు. పథకం అమలుతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 63.4 శాతానికి, రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 16.11 లక్షల నుంచి 24.14 లక్షలకు పెరిగిందన్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా 1,413 అదనపు ట్రిప్పులు, 64,647 అదనపు కిలోమీటర్లు ఆపరేట్ చేస్తున్నామని ఆయన వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం 63 బస్టేషన్లలో ఆర్‌ఒ వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల పునరుద్ధరణకు 152 బస్టేషన్లకు రూ.24 కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్‌టిసిలో చాలా మార్పులు జరిగాయని, ఉద్యోగుల ప్రమోషన్లు, మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన వారిలో 51 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మొత్తమ్మీద 682 మంది మెడికల్ అన్‌ఫిట్ కాగా, స్క్రీనింగ్‌కు 200 మంది హాజరయ్యారని, వీరిలో 149 మందికి ఆర్థికసాయం చేకూరిందన్నారు. ఆర్‌టిసికి అధునాతన టెక్నాలజీతో రాబోయే రోజుల్లో బస్సులు వస్తాయన్నారు. బస్ టిక్కెట్ల ద్వారానే కాకుండా కార్గో సర్వీస్ ద్వారా రూ.200 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. సమీక్ష అనంతరం కార్గో ఆదాయంలో ప్రతిభ కనబర్చి అధిక లాభాలు తీసుకొచ్చిన జిల్లాల అధికారులకు మంత్రి, ఎమ్‌డి ప్రశంసా పత్రాలు, నగదు అవార్డులు అందజేశారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు **హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (HHFL) యొక్కఅధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షి యల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరు తూరుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది.

సెక్యూర్డు ఆస్తులను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనల పట్ల రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

ప్రధానంగా రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి దిగువ పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు/లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1) శ్రీ **సయ్యద్ వలి** తండ్రి సయ్యద్ ఖాదర్ భాషా, డోర్ నెం.6-145, కొత్త 12-32, రామనన్న పేట (గ్రామం), వేటపాలెం (మండలం), బాపట్ల (జిల్లా), ఆంధ్రప్రదేశ్-523187 ...రుణగ్రహీత 2) **శ్రీమతి సయ్యద్ నజియా బేగం** భర్త సయ్యద్ వలి, డోర్ నెం.6-145, కొత్త 12-32, రామనన్న పేట (గ్రామం), వేటపాలెం (మండలం), బాపట్ల (జిల్లా), ఆంధ్రప్రదేశ్-523187. ...సహ-రుణగ్రహీత Loan Account No .AP/GNT/CHRL/A000000457	11-11-2026 రూ.12,17,256/- (రూపాయలు పన్నెండు లక్షల పదిహేడు వేల రెండు వందల యాభై ఆరు మాత్రమే)	27-01-2026

ఆస్తి యొక్క వివరణ: గతంలో ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, చీరాల సబ్-డిస్ట్రిక్ట్, వేటపాలెం మండలం, గతంలో వేటపాలెం మున్సిపల్, ప్రస్తుతం వేటపాలెం గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం.4, సర్వే నెం.321/11లోని 292 చ.గ.ల స్థలంలో, 600 చ.అ.ల ఆర్.సి.సి.బిల్డింగ్ మరియు 30 చ.అ.ల ఏ.సి.సి.మొదలైన వాటితో కూడిన ఆస్తి యొక్క మొత్తం భాగం, డోర్ నెం.12-32, అసెస్మెంట్ నెం.1259 కలిగిన, దానిలోని అన్ని ఫిక్సర్లు మరియు ఫిట్టింగులు తో సహా ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు:తూర్పు: రాశి గల్లి (39-06 అ.లు), దక్షిణం: రాశి గల్లి (66-00అ.లు), పడమర: షేక్ బాజీ స్థలం (39-05 అ.లు), ఉత్తరం: రాశిగల్లి (66-00 అ.లు).

ప్రదేశం: గుంటూరు, తేది: 28-01-2026
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Altum® Credo Home Finance
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లోర్ నం.7, కల్పతరు ఇన్ఫినియా, వాకైవాడి, శివాజీనగర్, పూణె-411005. మహారాష్ట్ర (ఇండియా).

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారు **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎసిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసీ యాక్ట్, 2002") క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్") యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, కంపెనీ యొక్క అధీకృత అధికారిచేత డిమాండ్ నోటీసులు జారీచేసి, రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు & హామీదారులను (సేకరణలో వీరిని "రుణగ్రహీతలు"గా పేర్కొనబడును)ను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను ప్రదర్శించి, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయ / భౌతిక స్వాధీనంచేసుకున్నారు.** సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఎసిహెచ్ఎఫ్ఎల్** కు ఇందు దిగువ పేర్కొన్న మొత్తాలను దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు, రుణ ఖాతా నం.
1.దండు రెడ్డమ్మ (అభ్యర్థి), 2. దండు అంజయ్య (సహ-అభ్యర్థి), ఎల్ఏఎన్ నం.: ఎస్160202000029.
సెక్యూర్డ్ అసెట్ వివరణ
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, రాపూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, రాపూర్ మండలం, తేగచెరియా పంచాయతి పరిధిలో గరిమెనపెంట గ్రామం వద్దగల సర్వే నం.62, విస్తీర్ణం 15 అంకనములు లేదా 120చ.గ.లుతో సబ్-రిజిస్ట్రార్ రాపూర్ పరిధిలో అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు అప్పుటెనంట్ ఖాళీ సైటు మరియు ఆర్.సి.సి.స్లాబ్ ఇల్లు, ఏ.సి.సి. షీటెడ్ ఇంటితోపాటు డోర్ నం.1-624, అసెస్మెంట్ నం.624తో ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** శ్రీ పామర్తి శీనయ్య ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **ఉత్తరం:** దండు యనదయ్య ఇల్లు.
డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు
10.10.2025 / రూ.8,56,300/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఆరు వేల మూడు వందలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది- 28.09.2025 | స్వాధీనతా తేది: 27.01.2026

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు, రుణ ఖాతా నం.
1.లక్ష్మమ్మ కొత్త (అభ్యర్థి), 2. కొత్త భాస్కర్ (సహ-అభ్యర్థి), ఎల్ఏఎన్ నం.: ఎస్160202000005.
సెక్యూర్డ్ అసెట్ వివరణ
రాపూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, రాపూర్ మండలం, తేగచెర్ల గరిమెనపెంట గ్రామం వద్దగల 247చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో కలిపి 122.77చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నం.62, పిటిఐ/అసెస్మెంట్ నం.547తో ఆర్‌సిసి రూఫ్ నివాసిత భవనము మొత్తం. సరిహద్దులు: **తూర్పు:** బాట, **పడమర:** చెరువు చిన్నయ్య ఇల్లు, **దక్షిణం:** కొత్త శేఖరయ్య కు చెందిన ఇల్లు, **ఉత్తరం:** కొత్త రమణయ్య కు చెందిన ఇల్లు.
డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు
18.09.2025 / రూ.7,31,067/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఒక వేల అరవై ఏడు మాత్రమే)
ఎన్‌పిఏ తేది- 29.08.2025 | స్వాధీనతా తేది: 27.01.2026

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు, రుణ ఖాతా నం.
1.వడ్లపల్లి పెంచలమ్మ (అభ్యర్థి), 2. వడ్లపల్లి నరసింహులు (సహ-అభ్యర్థి), ఎల్ఏఎన్ నం.: ఎస్160202000117.
సెక్యూర్డ్ అసెట్ వివరణ
మరింత విపులంగా వివరించినట్లుగా మరియు రాపూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, రాపూర్ మండలం, గరిమనపెంట గ్రామకంతం రెవెన్యూ గ్రామం వద్దగల 532చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో కలిపి 160చ.గ.లు లేదా 1440చ.అ.ల విస్తీర్ణంతో సర్వే నం.62, డోర్ నం.1-54తో ఆర్‌సిసి రూఫ్ నివాసిత భవనము మొత్తం. సరిహద్దులు: **తూర్పు:** వీధి, **పడమర:** గోరిపర్తి శివయ్య కు చెందిన ఇల్లు, **దక్షిణం:** బాట మరియు దీపంగి సుధాకర్‌కు చెందిన ఇల్లు, **ఉత్తరం:** వడ్లపల్లి శేఖరయ్య కు చెందిన ఇల్లు.
డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు
18.09.2025 / రూ.6,64,930/- (రూపాయలు ఆరు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై మాత్రమే)
ఎన్‌పిఏ తేది- 29.08.2025 | స్వాధీనతా తేది: 27.01.2026

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు & హామీదారులకు చట్టబద్ధ ప్రకటన
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు & హామీదారులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సెక్యూరిటీ (ఇంటెరెస్ట్) ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్ 6,8&9 క్రింద బహిరంగ వేలం/ టెండర్ల రూపేనా తరువాత ఏ సమయమునైనా ఆస్తి విక్రయించబడుననది ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సం/-
ప్రదేశం: నెల్లూరు-ఆం.ప్ర. అధీకృత అధికారి,
తేది: 29.01.2026. ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎసిహెచ్ఎఫ్ఎల్).

IndiaShelter Home Loans
ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై "ది రూల్స్" గా సూచించబడుతుంది) యొక్క రూల్ 8(6) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్స్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "ది యాక్ట్" గా సూచించబడుతుంది) క్రింద స్థిర అసెట్స్ అమ్మకం కొరకు వేలం విక్రయ నోటీసు
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు) లేదా వారి చట్టపరమైన వారసుడు/ప్రతినిధులకు ప్రకటన ఇవ్వడమేమగా దిగువ వివరించిన స్థిరాస్తి/లు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా సూచించబడుతుంది) ప్లాట్ నం.15, 6వ అంతస్తు, సెక్టార్-44, ఇండస్ట్రియల్ ఏరియా, గురుగ్రామ్, హర్యానా-122002 వద్ద ఉన్న దీని నమోదిత కార్యాలయం మరియు శాఖా కార్యాలయం : 24/1/1844, 2వ అంతస్తు, బ్రంహానందపురం, నెల్లూరు, ఎ.పి.-524003 యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకున్న స్థిరాస్తి తనఖా పెట్టినట్లు/ఛార్జ్ చేయబడినవి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు లేదా హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి మొత్తం యొక్క రియలైజేషన్ కొరకు దిగువ పేర్కొన్న తేదిలపై రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. దిగువ పేర్కొన్న ప్రదేశం వద్ద అధీకృత అధికారి ద్వారా విక్రయం నిర్వహించబడుతుంది.

లోన్ అకౌంట్ నం./ఎపి నంబరు మరియు రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ	స్వాధీనతా తేది మరియు విధానం	రిజర్వ్ ధర
LANLVLLONS00000 5097888/AP-10220502 1) శ్రీ/శ్రీమతి. బండ్ల మల్లిక 2) శ్రీ/శ్రీమతి. బండ్ల చంద్ర శేఖర్	12 మే, 2025 మరియు రూ.10,43,402/- (పది లక్షల నలభై మూడు వేల నాలుగు వందల రెండు రూపాయలు మాత్రమే) బిడ్ పెంపు మొత్తం గుణిజాలు : రూ.50,000/-	(రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.4537/2022, తేది : 19.11.2022 ప్రకారం షెడ్యూల్) : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట మండలంలోని ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉన్న కొమారిక గ్రామ పంచాయతీ, కొమారిక గ్రామంలోని సర్వే నం.68/3-ఎ, ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు ఖాళీ సైట్ మూల్యాంకనం నం.232 హద్దులు : తూర్పు : సిమెంటు రోడ్డు, దక్షిణం : జన మీరయ్యకు చెందిన ఇల్లు, పడమర : కుడుముల చంద్రయ్యకు చెందిన ఇల్లు, ఉత్తరం : బుడిదవాక సునీతకు చెందిన స్థలం. ఈ సరిహద్దుల ఖాళీ సైట్ కొలిచే పరిధి 19 అం.లు. లేదా 152 చ.గ.లు. సర్వే నం.68/3-ఎ లో నిర్మించబడిన ఆర్‌సిసి స్లాబ్ ఇంటి పరిధి 11 అం.లు. లేదా 792 చ.అ.లు. ఎసిసి షీటెడ్ వరండా పరిధి 2 అం.లు. లేదా 144 చ.అ.లు., ఎసిసి షీటెడ్ బాత్రూము 1 అం.లు. లేదా 72 చ.అ.లు. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, కిటికీలు, రాక్స్ మరియు మొదైలనవి. అందులో కరెంటు సర్వీస్ నం.3531304000822 మొదలైనవి, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, కిటికీలు, ర్యాకులు మొదలైన వాటితో పాటు దానిపై సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.	19.08.2025 లాంఛనప్రాయ స్వాధీనత తేది 19.01.2026 నాటికి పూర్తి బకాయి మరియు రూ. 12,05,826/-	రూ. 18,38,400/- బయానా మొత్తం (ఇఎమ్‌డి) రూ. 1,83,840/-

ఇఎమ్‌డి డిపాజిషన్ ప్రదేశం : ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, నెం. 24/1/1844, రెండవ అంతస్తు, బ్రహ్మానందపురం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.
వేలం ప్రదేశం : ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, నెం. 24/1/1844, 2వ అంతస్తు, బ్రహ్మానంద పురం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.
ఆస్తి తనిఖీ తేది : 02.03.2026 ఇఎమ్‌డి డిపాజిటేషన్ తేది : 03.03.2026 వేలం తేది/సమయం : 04.03.2026, ఉ.11 గం. నుండి మ.12 గం.
చెల్లింపు విధానం: అన్నీ చెల్లింపులు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చేయాలి.
ఏదైనా విచారణ కోసం దయచేసి సంప్రదించండి : అధీకృత అధికారి పేరు రమేష్ మందాల +91 9908062299

equitas
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, చెన్నై-600002.

స్వాధీనతా నోటీసు (సెక్షన్ రూల్ 8 (1) క్రింద-స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెస్సర్స్. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీలను పిలువడమైనది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8 తో చదువుతూ సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసెర్స్.ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తీసుకున్న తేది
1	శాఖ : కావలి లోన్ అకౌంట్ నెం.: SEIBKVL0442617/ 700008147400 రుణగ్రహీతలు : శ్రీ/శ్రీమతి.తాత శ్రీహరి, సహ రుణగ్రహీత : శ్రీ/ శ్రీమతి.తాత అనిత	సర్వే నం.1091-బి లో మూల్యాంకనం నం.394 రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.1-128 మొత్తం (ట్యాక్స్ రసీదు ప్రకారం) కొలిచే పరిధి 18 అం.లు. 144 చ.గ.లు. గండవరం పంచాయతీ, గండవరం బజార్, తాటికుల గ్రామం, కొడవలూరు మండలం, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, క్రింది విధమైన సరిహద్దులు : ఉత్తరం : షేక్ కాలేషా ఇల్లు, దక్షిణం : తాత కోటేశ్వరరావు ఇల్లు, తూర్పు : కుడుముల పద్మయ్య ఇల్లు, పడమర : రోడ్డు.	30.10.2025 & 925080	23.01.2026

తేది : 29.01.2026, ప్రదేశం : నెల్లూరు
అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్నహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.


దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	శ్రీ కామాక్షి ఏజెన్సీస్, ప్రతినిధియైన దీని యజమాని గోపాల్ వనమాల, హెచ్ఎస్‌సి నెం. 3511101 006083, శాంతినగర్, ముత్తుకూరు, నెల్లూరు- 524344/ 285805000409	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించిన విధంగా ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రేషన్, ముత్తుకూరు మండలం, ముత్తుకూరు గ్రామం, గొల్ల వీధి ప్రాంతం, డోర్ నెం.1-383 దగ్గర, సర్వే నెం.479/1లో ఉన్న 33 అంకణములు లేదా 264 చదరపు గజాల ఇల్లు, మరియు పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మరియు క్రింద పేర్కొన్న సరిహద్దులతో కూడిన, 33 అంకణములు లేదా 264 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానికి సంబంధించిన అన్ని సులభతర హక్కులతో సహా, గోపాల్ వనమాల యాజమాన్యంలో ఉన్న ఆస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: రమేష్ రెడ్డి స్థలం, దక్షిణం: అన్నం నారాయణ ఇల్లు, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: అదుమల్లి ఇల్లు.	December 12,2025/ Rs. 25,88,177.00/-	09/10/ 2025
2.	శ్రీ వికెఆర్ కన్‌స్ట్రక్షన్స్, ప్రతినిధులైన భాగస్వాములు వాక కృష్ణారెడ్డి & వాక పద్మ, ఫ్లాట్ నెం.జి3, జిఎస్ఆర్ గ్రాండ్‌వే, సప్తగిరి లేఅవుట్, నెల్లూరు- 524004/ 631005019318	**ఏ-షెడ్యూల్:** ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వేదాయపాళెం ప్రాంతం, సర్వేనెం.67/9లోని భూమిని వేదాయపాళెంపంచాయతీచే తేది.02.11.1970నాటి పి.ఆర్.నెం.6 క్రింద ఆమోదించబడిన లేఅవుట్ ఇంటి సైట్లుగా మార్చబడింది, ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.386 విస్తీర్ణం 33 1/3 అంకణములు మరియు ప్లాట్ నెం.387 విస్తీర్ణం 331/3 అంకణములు మరియు ప్లాట్ నెం.388 విస్తీర్ణం 331/3 అంకణములు, పైన పేర్కొన్న మూడు ప్లాట్ల మొత్తం విస్తీర్ణం 100 అంకణములు లేదా 800 చదరపు గజాల ఖాళీ స్థలం మొత్తం. **సరిహద్దులు:** తూర్పు: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.385, పడమర: ప్లాట్ నెం.373, 374, 375, ఉత్తరం: ప్లాట్ నెం.389, ఈ సరిహద్దుల లోపల 100 అంకణములు లేదా 800 చదరపు గజాల ఖాళీ స్థలం, అందులో 7.125 అంకణములు లేదా 57 చదరపు గజాల అవిభక్త స్థల భాగం, అన్ని సులభతర హక్కులతో సహా. (ఈ స్థలం మున్సిపల్ వార్డ్ నెం.26-1, డోర్ నెం.1568 దగ్గర ఉంది). **బి-షెడ్యూల్:** పైన పేర్కొన్న ఏ-షెడ్యూల్ ఆస్తిలో నిర్మించిన "జి.ఎస్.ఆర్. (గ్రాండ్‌వే" నివాస అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.జి-3 యొక్క 1540 చ.అ.ల విస్తీర్ణంగల ఫ్లాట్ (ఉమ్మడి ప్రాంతంతో సహా), దీనికి **సరిహద్దులు:** తూర్పు: కారిడార్ మరియు ఫ్రంట్ సెట్‌బ్యాక్, దక్షిణం: డక్ట్ (ఓపెన్ టు స్కై), పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, ఈ సరిహద్దుల లోపల ఉమ్మడి ప్రాంతంతో సహా 1540చ.అ.ల ఆర్.సి.సి రూఫ్ నిర్మాణం, 100 చ.అ.ల కార్ పార్కింగ్, స్టిల్ట్ ఫ్లోర్ నెం.జి-3, ఈ ఫ్లాట్‌కు బిగించిన డోర్లు, డోర్ ఫ్రేములు, కిటికీలు, గ్రిల్స్, కరెంట్ మీటర్, కరెంట్ ఫిట్టింగ్‌లు, కుళాయి, మరుగుదొడ్డి, స్నానాల గది మొదలైనవి, ఈ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన 57 చ.గ.ల అవిభక్త స్థల భాగం, ఉమ్మడి మెట్లు, ఉమ్మడి దారులు, ఉమ్మడి బాల్కనీలు, లిఫ్ట్, పైప్‌లైన్లు, బావి, మోటారు, జనరేటర్, ఓపెన్ టెర్రస్ మొదలైన వాటిపై ఉమ్మడి హక్కులు, అన్ని సులభతర హక్కులతో సహా.	December 16,2025/ Rs. 38,21,535.92/-	29/10/ 2025

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 29 జనవరి, 2026, ప్రదేశం: ఒంగోలు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

వెలువడినది



లౌకిక భారతం కోసం గాంధీ
రూ. 100/-

2004 లో సహమత్ "లౌకిక, ఆధునిక ఇండియా వైపుగా: గాంధీ పై పునఃపరిశీలన" అన్న పేర ప్రచురించిన ఈ పుస్తకాన్ని ఈ కారణం రీత్యానే మళ్ళీ ప్రచురిస్తున్నాం. ఇందులోని కొన్ని వ్యాసాలను 2004 నాటి ముద్రణలో కన్నా సవరించి, వివరణలను చేర్చి మళ్ళీ ముద్రించడం జరిగింది. మన ప్రస్తుత పరిస్థితుల అవసరాలను ఈ పుస్తకం నెరవేర్చగలదని భావిస్తున్నాను.
-ప్రభాత్ పట్నాయక్

ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్, డోరు నెం.27-1-54, కారల్‌మార్క్సరోడ్, విజయవాడ - 2, ఫోన్ : 9490099061, 9490099057
బ్రాంచీలు: విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

వెలువడుతోంది
2026 ఫిబ్రవరి సంచిక
మార్క్సిస్టు
సైద్ధాంతిక మాసపత్రిక
వెల రూ.15/-

ఫిబ్రవరి 12 అఖిలభారత కార్మిక సమ్మె ప్రత్యేక సంచిక

ఇందులోని వ్యాసాలు......

1. శ్రామిక హక్కులపై దాడిని తిప్పికొట్టాలి! - పినరయి విజయన్
2. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లు - దీపక్ భలేరావు
3. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 25 కోట్ల కార్మికులను ఏకం చేసిన జులై 9 సమ్మె - వేదాంత్ లఖేరా
4. దోపిడీ యజమానుల హక్కు, సమ్మె కార్మికుల నేరమా? - మైత్రేయి కృష్ణన్
5. కార్మికవర్గం : నయా-ఫాసిజం - ప్రభాత్ పట్నాయక్
6. ఆర్థిక సమ్మెలు, రాజకీయ సమ్మెలు - విఐ లెనిన్
7. హక్కులు కోల్పోతున్న తెలంగాణా కార్మికవర్గం - ఎస్ వీరయ్య
8. ఆంధ్ర ప్రదేశ్‌లో కార్మిక వ్యతిరేక విధానాలు - ప్రతిఘటన - సిహెచ్ నరసింగరావు
9. మోడీ పాలనలో గ్రామీణ కార్మికుల దుస్థితి - ప్రభాత్ పట్నాయక్
10. నాయకుల హత్యల నుండి లేబర్ కోడ్‌ల వరకు... - సుధా భరద్వాజ్
11. కార్మికవర్గాన్ని విపత్కర పరిస్థితుల్లోకి నెట్టిన మోడీ ప్రభుత్వం - టికె రాజలక్ష్మి

ప్రతులు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలో లభించును

ఈ రోజే మీ ఆర్డర్లు బుక్ చేసుకోండి
మేనేజర్: కె. హరికిషోర్, సెల్; 94900 99422
ఈ-మెయిల్: marxistap@gmail.com

సంపాదకీయం

దిశానిర్దేశం

హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభ బుధవారం ముగిసింది. 26 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ... హాజరైన ప్రతినిధులు ఈ నాలుగు రోజులూ వివిధ అంశాలపై సమగ్రంగా, లోతుగా చర్చలు జరిపారు. వివిధ రాష్ట్రాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా, వాటి పరిష్కారానికి చేపట్టిన పోరాటాలపైనా మహాసభ చర్చించింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఎదురవుతున్న ఆటంకాల గురించి, వాటిని ఎదిరించి సాగించాల్సిన పోరాటాల నిర్మాణం గురించీ కూలంకష చర్చలు జరిపింది. పలు జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై తీర్మానాలు చేసింది. రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించింది. స్త్రీలను అణచిపెట్టటమే ధ్యేయంగా సాగుతున్న కార్పొరేట్, మతోన్మాద దాడులను నిర్ద్వంద్వంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చింది. మహిళలను అంగడి సరుకుగానే చూపించే మార్కెట్ సంస్కృతి ఒకవైపు... స్త్రీల పాత్రను ఇంటికే పరిమితం చేసే మతతత్వ ధోరణి మరోవైపు పెచ్చురిల్లుతున్న ప్రస్తుత తరుణంలో- ఐద్వా మహాసభ సందేశం దేశానికి ఒక మేల్కొలుపు. ఈ సభకు తెలుగు నేల వేదిక కావటం ఒక చారిత్రిక సమోదు.

1981లో ఆవిర్భవించిన ఐద్వా... దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించి, నిరంతరం మహిళా సమస్యలపై పనిచేస్తోంది. దైనందిన సమస్యలతో పాటు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోని అసమాన, అణచివేత ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతోంది. 2023 జనవరిలో కేరళ రాజధాని తిరువనంతపురంలో 13వ మహాసభ నిర్వహించుకున్న ఐద్వా- గడచిన మూడేళ్లలో చేపట్టిన కార్యకలాపాలపై ఈ 14వ సభలో సమీక్షించుకొంది. వివిధ వర్తమాన సమస్యలపై చర్చించి, రానున్న మూడేళ్లకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొంది. దేశంలో మహిళల హక్కులను కాపాడుకోవాలన్నా, పురోగమనాన్ని కొనసాగించాలన్నా బిజెపిని, ఆర్‌ఎస్‌ఎస్‌ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చింది. స్త్రీలను పిల్లలను కనే యంత్రాలుగానే పరిగణిస్తున్న సంఘ్ పరివారపు మనువాద భావజాలం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించింది. ఏ మతతత్వమైనా మహిళల పట్ల అణచివేత ధోరణితోనే వ్యవహరిస్తుందని, అది అధికార పీఠంపై కూర్చుని ఉంటే- సమాజం అధోగతి పాలవుతుందని పేర్కొంది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను హరించటమే పనిగా పెట్టుకొందని, కార్పొరేట్ల సేవలో తరిస్తున్నదని విమర్శించింది. ఇప్పటివరకూ ఎన్ని ఆటంకాలున్నా మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ వచ్చారని, ఆ వరవడికి గండి కొట్టే మనువాదాన్ని బిజెపి దేశంపై రుద్దాలనుకుంటోందని పేర్కొంది. మణిపూర్‌లో మహిళలపై సాగించిన అమానుష కాండ దానికొక ఉదాహరణగా ఎత్తిచూపింది. అమెరికా దురహంకారాన్ని, ఆధిపత్య వాదాన్ని విమర్శించింది. వెనిజులాపై జరిపిన అప్రజాస్వామిక దాడిని ఖండించింది. ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష కాండను నిరసించి, పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించింది. బిజెపి ప్రభుత్వం ఎస్‌ఐఆర్ పేరిట సాగిస్తున్న అప్రజాస్వామిక ప్రహసనంలో మహిళలు పెద్దసంఖ్యలో నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేసింది. బీహార్లో 65 లక్షల మంది ఓట్లను కోల్పోతే - అందులో 45 లక్షల మంది మహిళలేనని ఉదహరించింది. వెంటనే ఎస్‌ఐఆర్ అమలును నిలిపివేయాలని డిమాండు చేసింది. కార్పొరేట్లకు కొమ్ము కాసే బిజెపి ప్రయివేటీకరణ విధానాల వల్ల దేశం తీవ్రంగా నష్టపోతున్నదని పేర్కొంది. ఈ సమస్యలన్నిటిపైనా రానున్న కాలంలో సమరశీలంగా పోరాడాలని, దేశవ్యాప్తంగా మహిళలను పోరాటాల్లో భాగస్వాముల్ని చేయాలని మహాసభ నిర్ణయించింది. దోపిడీని అంతం చేయటంతోనే మహిళలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఉద్ఘాటించింది.

మహాసభ సందర్భంగా మొదటిరోజు వేలాదిమంది మహిళలతో జరిపిన మహాప్రదర్శన, బహిరంగ సభ స్ఫూర్తిదాయకంగా సాగాయి. ప్రారంభ సభలో సామాజిక కార్యకర్త శాంతాసిన్హా, రచయిత్రి, సినీనటి రోహిణి తదితరులు పాల్గొని ఉత్తేజకరంగా మాట్లాడారు. దశాబ్దాల పోరాట అనుభవం ఉన్న మహిళా యోధులతోనూ, నవయువ ప్రతినిధులతోనూ మహాసభ కళకళ్లాడింది. మహాసభ ఇచ్చిన స్ఫూర్తి, పిలుపు రానున్న రోజుల్లో మహిళా ఉద్యమాలకు, పోరాటాలకు దిశానిర్దేశం చేస్తాయి.

మహనీయుల మాట



ప్రాచీనమైనంత మాత్రాన ప్రతీదీ మంచిది గాదు. ఆధునికమైందని త్యజించాల్సిన అవసరమూ లేదు. సజ్జనులు పరీక్షించి మంచిదాన్ని ఎంచుకొంటారు. మూర్ఖులు ఇతరులు చెప్పినదాన్ని గుడ్డిగా నమ్ముతారు.

- మహాకవి కాళిదాసు

అమెరికా కుట్రను తిప్పికొట్టిన ఇరాన్

విశ్లేషణ

స్టార్‌లింక్ వ్యవస్థను పని చేయనివ్వకుండా స్తంభింపజేయడం వలన ఇరాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో చెలరేగవలసిన అల్లర్ల వెనుక శక్తులను సమన్వయం చేయడం సాధ్యం కాలేదు. ఇరాన్ ప్రభుత్వం తన ప్రజలపై నరమేధాన్ని సాగిస్తోందంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి కావలసిన వీడియోలను ఇరాన్ నుంచి ప్రసారం చేయడం సాధ్యపడలేదు. అమెరికా, ఇజ్రాయిల్ గూఢచారి సంస్థలు ఇరాన్‌లో ఉన్న తమ ఏజంట్లతో సంబంధాలు పెట్టుకోవడం సాధ్యం కాలేదు. విదేశీ గూఢచర్య నెట్‌వర్క్‌ను భగ్నం చేసినట్టు ఇరాన్ రక్షణ దళాలు ప్రకటించాయి. మొసాద్‌కు సహకరిస్తున్న పలువురు కుట్రదారుల నుండి ఆయుధాలను, తుపాకి గుళ్ళను, బాంబులను, బాంబు తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్న వివరాలను ప్రకటించాయి.



ఎలన్ మస్క్ ప్రపంచ కుబేరుడు. ట్రంప్‌కి కుడి భుజం. అతడి నెట్‌వర్క్ పేరు స్టార్‌లింక్. ఈ శాటిలైట్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి ఇతర దేశాల్లో తప్పుడు ప్రచారాన్ని చేయడం, అంతర్గత కుట్రలను ప్రోత్సహించడం, అమెరికాను ఎదిరించే ప్రభుత్వాలను కూలదోయడం వంటివి చేస్తుంటారు. ఈ కుట్రలలో, ముఖ్యంగా అరబ్ దేశాల విషయంలో అమెరికాకు తోడుగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తోంది. ఆ దేశపు గూఢచారి సంస్థ మొసాద్ అత్యంత ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తుంది. బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్ నుంచే పెగాసస్ గూఢచర్య పరిజ్ఞానాన్ని కొన్నది.



బప్పా సిన్హా

రష్యా తర్వాత ఆర్థికంగా అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్న దేశం ఇరాన్. ట్రంప్ రెండవసారి అధికారంలోకి వచ్చాక, ఇరాన్ మీద కొత్తగా మరిన్ని ఆంక్షలు ప్రకటించాడు. వాటి ప్రభావం వలన ఇరానియన్ కరెన్సీ అయిన రియాల్ విలువ కేవలం మూడు నెలల్లోనే అమాంతం 73 శాతం పడిపోయింది. ఒక డాలర్‌కు 8,17,000 రియాళ్లు ఉండేది కాస్తా అమాంతం 14,20,000 రియాళ్లకు పడిపోయింది. దాంతో ఆహార వస్తువుల ధరలు 72 శాతం పెరిగిపోయాయి. వార్షిక ద్రవ్యోల్బణం 42.2 శాతానికి చేరింది. ఈ దెబ్బకి తట్టుకోలేక ఇరాన్ లోని వ్యాపారులు తమ వ్యాపారాలను స్వచ్ఛందంగా మూసేసుకున్నారు. ప్రజల అసంతృప్తి తారాస్థాయికి చేరింది.

ఈ పరిస్థితిని ఉపయోగించుకోడానికి అమెరికా, ఇజ్రాయిల్ గూఢచర్య విభాగాలు రంగంలోకి దిగాయి. ప్రజల అసంతృప్తిని ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వాడుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇందుకు ప్రధాన ఆయుధంగా శాటిలైట్ టెక్నాలజీని ఉపయోగించడానికి పూనుకున్నాయి.

స్టార్‌లింక్ తన టెర్మినళ్ళని రహస్యంగా ఇరాన్ లోకి పంపించింది. 50,000 నుండి 1,00,000 మధ్య సంఖ్యలో ఆ టెర్మినళ్ళు జనవరి 2026 కల్లా ఇరాన్ లోకి ప్రవేశించాయి. ఇరాన్ తన ఇంటర్నెట్‌ను ఆపిన మరుక్షణం ఇవన్నీ ఇరాన్ వ్యాప్తంగా సమాంతర ప్రసార వ్యవస్థను నడపడానికి సిద్ధం అయ్యాయి. ఇంత యంత్రాంగం ఒక్క రోజులో సిద్ధం అయినది కాదు. బైడెన్ కాలంలోనే సెప్టెంబర్ 2022లో ఈ కార్యక్రమానికి ప్రత్యేక అనుమతి ఇచ్చాడు. ఆ తర్వాత ఇరాన్ జూన్ 2025లో ఇజ్రాయిల్‌తో గాజా మానవ హననం విషయంలో తలపడినప్పుడు స్టార్‌లింక్ చొరబాటు ఉధృతం అయింది. డిసెంబర్ 2025 నాటికి స్టార్ లింక్ ఇరాన్ వ్యాప్తంగా నెట్‌వర్క్‌ను సిద్ధం చేసింది. ఇక దానిని పని చేయించడమే తరువాయి.

ఇంత ఏర్పాటు జరిగాక అమెరికా, ఇజ్రాయిల్ గూఢచర్య సంస్థలు తమ ఉత్సాహాన్ని దాచుకోలేకపోయాయి. మొస్సాద్ ఇరాన్ లోని తిరుగుబాటుదారులను ఉద్దేశించి "మేం మీతోనే ఉన్నాం. కేవలం మాటల సహాయమే కాదు. మీకు భౌతికంగా కూడా చాలా దగ్గర్లో ఉన్నాం." అని ప్రకటించింది. సిఐఎ మాజీ డైరెక్టర్ మైక్ పాంపియో "రోడ్ల మీదకి వచ్చిన ఇరానియన్లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఆ పక్కనే ఉన్న మొసాద్ ఏజంట్లకూ శుభాకాంక్షలు." అని సోషల్ మీడియాలో నేరుగా పోస్టు పెట్టాడు. వీళ్ళకి దాదాపు 7 కుర్దిష్ ఉగ్రవాద గ్రూపులు తోడయ్యాయి. ఇరాక్ నుంచి కొన్ని గ్రూపులు సరిహద్దు దాటి ఇరాన్‌లో ప్రవేశించడానికి సన్నాహాలు చేసుకున్నాయని టర్కీ గూఢచారి సంస్థ ఇరాన్ ప్రభుత్వానికి సమాచారం అందించి జాగ్రత్త పడమని హెచ్చరించింది. డిసెంబర్ 29న ఐరాసకు అమెరికా రాయబారిగా ఉన్న మైక్ వాల్ట్జ్ "ఇరాన్ ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు. రోడ్ల మీదకు వచ్చిన ఇరానియన్లకు మేము అండగా ఉన్నాం" అంటూ బహిరంగంగా ప్రకటించాడు. జనవరి 15 నాటికి అవసరమైతే సైనికపరంగా జోక్యం చేసుకోవడానికి కావలసిన ప్రతిపాదనలను అధికారులు ట్రంప్ ముందు ఉంచారు. అమెరికన్ పత్రికలు "కొద్ది గంటల్లోనే టెహ్రాన్ మీద బాంబుల వర్షం కురవనుంది" అంటూ రాశాయి.

ఇంతవరకూ అమెరికా-ఇజ్రాయిల్ అనుకున్న పథకం ప్రాకరమే సాగింది. ఇక్కడి నుండే కథ అడ్డం తిరిగింది.

స్టార్‌లింక్ నెట్‌వర్క్‌ను మొత్తం స్తంభింపజేసే ఎత్తుగడను ఇరాన్ అమలు చేసింది. ఇందులో మూడు ప్రత్యేక తరహాల సామర్థ్యాలు వ్యక్తం అయ్యాయి. వాటికి మూలం జిపిఎస్ సిగ్నళ్లు స్టార్‌లింక్‌కి అందకుండా చేయడం. హైపవర్ జోక్యం ద్వారా ఇరానియన్ యంత్రాంగం స్టార్‌లింక్ టెర్మినళ్ళ తమ కనెక్టివిటీ కోల్పోయేట్లు చేయగలిగాయి. ఆ టెర్మినళ్ళ జోలికి పోకుండానే వాటిని నిరుపయోగం చేయగలిగింది ఇరాన్.

ఇక రెండవ టెక్నిక్: స్టార్‌లింక్‌కు చెందిన హైఫ్రీక్వెన్సీ కెయు-బ్యాండ్ (10.9-14 గిగా హర్ట్జ్) కెఎ-బ్యాండ్ (18-40 గిగా హర్ట్జ్) యూనిట్లను లక్ష్యంగా చేసుకుని మొబైల్ జామింగ్ యూనిట్లను ఉపయోగించింది. ఒక పేట నుండి మరొక పేటకు ఈ మొబైల్ యూనిట్లు కదులుతూ అనేక ప్రాంతాలలో స్టార్‌లింక్ నెట్‌వర్క్ పని జరగకుండా ఆటంకపరిచాయి.

మూడవది: 2024-2025 మధ్య కాలంలో రష్యా నుండి ఎలక్ట్రానిక్ సమరం సాగించే సామగ్రిని, సంబంధిత టెక్నాలజీని ఇరాన్ పొందింది. కరుసుఖా-4 సిస్టమ్‌లు, బ్రాడ్‌బ్యాండ్ జామర్లు ఇరాన్‌కు రష్యా నుంచి వచ్చి చేరాయి. 5000 కి.మీ. దూరంలో ఉండే సమాచార వ్యవస్థను సైతం జామ్ చేసే ముర్మన్స్క్ -బిఎన్ లాంగ్ రేంజ్ ఇడబ్ల్యు సిస్టమ్‌లు రంగంలోకి వచ్చాయి. రష్యా నుంచి, చైనా నుంచి వచ్చిన నిపుణులు ఇరానియన్లకు వాటిని ఉపయోగించే పద్ధతులను నేర్పారు.

వీటి ఫలితాలు చాలా అద్భుతంగా వచ్చాయి. జనవరి 8న ఇరాన్ ఇంటర్నెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసి స్టార్‌లింక్ వ్యవస్థను పూర్తిగా యాక్టివేట్ చేయాలన్నది అమెరికా-ఇజ్రాయిల్ వ్యూహం. అనుకున్నట్టే జనవరి 8న ఇరాన్ ఇంటర్నెట్ వ్యవస్థలో 98.5 శాతం పని చేయడం మానేసింది. భూగోళ ఉపరితలపు కనెక్టివిటీ సాధారణంగా ఉండే స్థాయిలో 2 శాతం కన్నా తక్కువకు పడిపోయింది. కాని తిరుగుబాటుదారులకు కీలకంగా అవసరం అయిన స్టార్‌లింక్ వ్యవస్థ దాదాపుగా పని చేయడం మానేసింది.

జనవరి 15న అమెరికా టెహ్రాన్ మీద బాంబు దాడులకు సర్వం సిద్ధం చేసింది. ఈ లోపు, జనవరి 8 నుండి 15 మధ్య కాలంలో ఇరాన్‌లో అల్లర్లు చెలరేగడానికి కావలసిన ఏర్పాటు స్టార్‌లింక్ ద్వారా జరగాల్సి వుంది. బాంబు దాడులు జరగనున్నాయి కనుక అమెరికా తన సైనిక దళాలను కతార్ ఎయిర్‌బేస్ నుండి ఖాళీ చేయించింది. ఇరాన్ తన విమానాశ్రయాలను మూసివేసింది. కాని జనవరి 15న బాంబు దాడుల గురించి అమెరికా ఇవ్వవలసిన ఆదేశాలు మాత్రం రాలేదు. "చాలా ముఖ్యమైన వర్గాల నుండి మాకు అందిన సమాచారం ప్రకారం ఇరాన్‌లో మారణహోమం ఆగిపోయిందని తెలుస్తోంది. అందుచేత మా వైపు నుండి బాంబు దాడులు నిలిపివేస్తున్నాం" అని ట్రంప్ స్వయంగా ప్రకటించాడు.

స్టార్‌లింక్ వ్యవస్థను పని చేయనివ్వకుండా స్తంభింపజేయడం వలన ఇరాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో చెలరేగవలసిన అల్లర్ల వెనుక శక్తులను సమన్వయం చేయడం సాధ్యం కాలేదు. ఇరాన్ ప్రభుత్వం తన ప్రజలపై నరమేధాన్ని సాగిస్తోందంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి కావలసిన వీడియోలను ఇరాన్ నుంచి ప్రసారం చేయడం సాధ్యపడలేదు. అమెరికా, ఇజ్రాయిల్ గూఢచారి సంస్థలు ఇరాన్‌లో ఉన్న తమ ఏజంట్లతో సంబంధాలు పెట్టుకోవడం సాధ్యం కాలేదు. విదేశీ గూఢచర్య నెట్‌వర్క్‌ను భగ్నం చేసినట్టు ఇరాన్ రక్షణ దళాలు ప్రకటించాయి. మొసాద్‌కు సహకరిస్తున్న పలువురు కుట్రదారుల నుండి ఆయుధాలను, తుపాకి గుళ్ళను, బాంబులను, బాంబు తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్న వివరాలను ప్రకటించాయి. స్టార్‌లింక్ టెర్మినళ్ళను స్వాధీనం చేసుకుని వాటి వీడియోలను ఇరాన్‌లో ప్రసారం చేశారు. ఆ వీడియోలు అల్లర్లు జరిగే ప్రాంతాలలో ప్రచారం చేయడం కోసం ముందే సిద్ధం చేసి అట్టేపెట్టుకున్నారు స్టార్‌లింక్ నిర్వాహకులు.

2022లో ఉక్రెయిన్‌లో స్టార్‌లింక్‌ను జామ్ చేయడానికి రష్యా ప్రయత్నించింది. కాని దానిని ఎలన్ మస్క్ తిప్పికొట్టగలిగాడు. కాని ఇరాన్‌లో ఆ విధంగా చేయడం స్టార్‌లింక్‌కి సాధ్యం కాలేదు. గతానుభవాల నుండి నేర్చుకున్న రష్యన్ ఎలక్ట్రానిక్ సమర సాంకేతిక పరిజ్ఞానం దానిని మరింత పెంపొందించింది. దానినే ఇప్పుడు ఇరాన్‌కి అందించింది. శాటిలైట్ గూఢచర్యంలో చైనా సంపాదించిన నైపుణ్యాన్ని కూడా ఇరాన్‌కు అందించింది. అన్నీ కలిసి సిఐఎ-మొస్సాద్ పథకాన్ని వమ్ము చేశాయి.

మూడవ ప్రపం దేశాలు ఎదురుదెబ్బ తీయడం నేర్చుకుంటున్నాయి.

ఇరాన్ ఎదుర్కొన్న తక్షణ సంక్షోభాన్ని తిప్పికొట్టడానికి ఇరాన్ ఎలక్ట్రానిక్ సమరం సాగించి విజయం సాధించింది. అయితే దీని పర్యవసానాలు ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపించనున్నాయి. సామ్రాజ్యవాదులకు శాటిలైట్ టెక్నాలజీపై గుత్తాధిపత్యం ఉందని అనుకుంటున్న పరిస్థితి ఇప్పుడు బద్దలైంది. అది తాత్కాలికమే కావచ్చు కాని దాని ప్రభావం ఉంటుంది. స్పేస్‌ఎక్స్ (ఎలన్‌మస్క్ సంస్థ) 6000 శాటిలైట్లతో, వేల కోట్ల డాలర్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన వ్యవస్థను పనికిరాకుండా చేయడానికి అందులో చాలా చిన్న భాగం మాత్రమే ఖర్చు చేస్తే సరిపోయే టెక్నాలజీ ఉనికిలోకి వచ్చింది.

తన సాంకేతిక శక్తితో ప్రపంచంలోని ఏ దేశాన్నైనా బెదిరించి పాదాక్రాంతం చేసుకోవచ్చునని విర్రవీగిన సామ్రాజ్యవాదానికి ఇప్పుడు చుక్కెదురైంది. ఇరాన్, రష్యా, చైనా దేశాల నడుమ రూపొందిన సహకారం సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి నిలిచే తక్కిన దేశాలకు కూడా విస్తరించే అవకాశాలు ఉన్నాయి.

కాని మోడీ ప్రభుత్వం మాత్రం స్టార్‌లింక్‌కు ఇండియాలో కార్యకలాపాలు నిర్వహించడానికి, లైసెన్సు ఇవ్వడానికి తయారైంది. మన దేశంలో ఇంతవరకూ ఏ విదేశీ సంస్థా టెలికాం స్పెక్ట్రమ్‌ను కలిగివుండేందుకు కాని, టెలికాం సర్వీసులను నిర్వహించడానికి కాని అనుమతి లేదు. ఎటువంటి బహిరంగ చర్చా లేకుండానే, కేవలం అమెరికా ఒత్తిళ్ళకు లొంగి మోడీ ప్రభుత్వం స్టార్‌లింక్‌కు దాసోహం అంటోంది. ఇదే జరిగితే ఎలన్‌మస్క్ "ఎలక్ట్రానిక్ చూపు వెలుగులు" భారతదేశం మీద కూడా ప్రసారమయ్యే రోజు ఎంతో దూరంలో ఉండదు.

ఇప్పుడు సాంకేతిక సార్వభౌమత అనేది మనం ఎంచుకోగలిగిన పరిస్థితి లేదు. మన దేశం మీద మనకు పూర్తి అధికారం వాస్తవంగా ఉండాలంటే సాంకేతికంగా సార్వభౌమతను కలిగివుండాల్సిందే.

మోడీ ప్రభుత్వం మాత్రం ఈ అవగాహనతో వ్యవహరించడం లేదు.

(సంక్షిప్త అనుసరణ)

ఆనందం కాదు, ఆలోచనే పని

- పీపీ

మనసో మెదడో దిగులుగా వుందని దిగులు పడకుండా వుండాలంటే మీరు మూడు సూత్రాలు అర్థం చేసుకోవాలంటాడాయన. మొదటిది - పొరబాట్లు నేర్చుకోవడంలో భాగంగా జరుగుతుంటాయి తప్ప వాటిని వైఫల్యాలుగా భావించకూడదు. మీరు అభివృద్ధి చెందుతున్నారనే అర్థం చేసుకోవాలి. రెండు - అసంపూర్ణత అనేది శాశ్వతంగా వుంటుంది. మీరు ఒకటి పొందాలంటే ఒకటి కోల్పోతుంటారు. ఈ రాకపోకలలోనే సమతుల్యత వస్తుంది, మూడు - ఏదీ ఎప్పుడూ ఒకేలా వుండదు. మీరు నేర్చుకుంటూ మార్చుకుంటూ వుంటారు. ఇందులో ఏదీ లోపం కాదని గ్రహించాలంటాడు. అసలు అన్ని రకాల అభద్రతలనూ అధిగమించడమెలాగన్నదే మెదడు చెప్పే సందేశం, దాంతో ఆనందం కూడా వస్తుందని సారాంశం.

మెదడన్నది మనకున్నది...అన్నాడు మహాకవి. మనసు గతి ఇంతే అని పాడాడు ఇంకో కవి. మెదడూ మనసూ ఒకటేనని వివరిస్తారు డాక్టర్లు. ఆ చర్చ అలా వుంచితే నాకేమీ సంతోషంగా లేదు. బాలేదు, దిగులుగా వుంది, బరువుగా వుందని వాపోతుంటారు చాలా మంది. ఈ విషయంలోనూ వైద్యశాస్త్రం క్లియర్‌గానే చెబుతున్నది. ముప్పై మూడేళ్ల పాటు న్యూరో సర్జన్‌గా అంటే మెదడు డాక్టర్‌గా పనిచేసిన డా.ప్రశాంత కట్కోలా ఈ విషయమై మాట్లాడుతూ అసలు మెదడు పనే అది కదా అంటున్నారు. మీ మెదడనేది చాలా సంక్లిష్టమైన అవయవం. అది మీ జ్ఞాపకాలనూ ఆవేశాలనూ స్పర్శనూ చలనాలనూ శ్వాసనూ నియంత్రిస్తుంటుంది. ఆకలి, కోరికలూ ఏవైనా సరే దాని ద్వారానే జరుగుతాయి గనక నిస్సందేహంగా అదే మన శరీరంలో అతి ముఖ్యమైన భాగం. అయితే మెదడు కీలక బాధ్యత మిమ్మల్ను ఆనందంగా వుంచడమేం కాదు. మీ మనుగడను కాపాడ్డమే దాని పని. కనుక మనసో మెదడో దిగులుగా వుందని దిగులు పడకుండా వుండాలంటే మీరు మూడు సూత్రాలు అర్థం చేసుకోవాలంటాడాయన. మొదటిది-పొరబాట్లు నేర్చుకోవడంలో భాగంగా జరుగుతుంటాయి తప్ప వాటిని వైఫల్యాలుగా భావించకూడదు. మీరు అభివృద్ధి చెందుతున్నారనే అర్థం చేసుకోవాలి. రెండు-అసంపూర్ణత అనేది శాశ్వతంగా వుంటుంది. మీరు ఒకటి పొందాలంటే ఒకటి కోల్పోతుంటారు. ఈ రాకపోకలలోనే సమతుల్యత వస్తుంది, మూడు-ఏదీ ఎప్పుడూ ఒకేలా వుండదు. మీరు నేర్చుకుంటూ మార్చుకుంటూ వుంటారు. ఇందులో ఏదీ లోపం కాదని గ్రహించాలంటాడు. అసలు అన్ని రకాల అభద్రతలనూ అధిగమించడమెలాగన్నదే మెదడు చెప్పే సందేశం, దాంతో ఆనందం కూడా వస్తుందని సారాంశం.

క్యాస్టింగ్ కౌచ్.. మెగా తూచ్..

భావం సరైందైతే చాలదు, భాషలో వ్యక్తీకరణ కూడా సక్రమంగా వుండాలి. ఒక మంచి మాట చెప్పడానికి మరో పొరబాటు భావం చేరవేయకూడదు. ఈ మధ్య మెగాస్టార్ చిరంజీవి అలాంటి సమస్యలోనే చిక్కుకుపోయారు. తను వెంకటేష్‌తో కలసి నటించిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్' విజయోత్సాహంలో మునిగి తేలుతున్నాడాయన. ఈ వేడుకలోనే ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు చిత్ర పరిశ్రమలోకి నిస్సంకోచంగా రావాలని, ధైర్యంగా నిలబడాలని ఆహ్వానించారు. ఈ చిత్రానికి ఒక నిర్మాత ఆయన పెద్ద కుమార్తె గనక ఈ ప్రస్తావన వచ్చిందన్నమాట. మంచిదే. గతంలో హీరో కృష్ణ కూతురు లేదా మరో హీరో చెల్లెలు సినిమాల్లోకి వస్తామంటే వారి అభిమానులనే పేరిట గగ్గోలు పెట్టి ఆపేశారు. వచ్చిన వారిపై ఎలాంటి మాటలంటున్నారో మొన్ననే డ్రస్సింగ్ డిబేట్‌లో చూశాం. అలా గాకుండా అగ్ర హీరో అమ్మాయిలను ఆహ్వానించడం ఓకే, అంతటితో ఆగని చిరంజీవి సినిమా రంగంలో క్యాస్టింగ్ కౌచ్ వుంటుందనేది నిజం కాదని కొట్టిపారేశారు. ప్రభుత్వాలు నియమించిన కమిషన్లే నిర్ధారించిన నిజం కదా క్యాస్టింగ్ కౌచ్? కోర్టులు కూడా కొన్నిసార్లు ఆదేశాలు జారీచేశాయి. మీ టూ వంటి ఉద్యమాలు, నినాదాలు పుట్టాయి. ఇవన్నీ చిరంజీవికి తెలియవా? గతంలోనూ ఆయన తన ఇంట్లో ఆడపిల్లలు ఎక్కువని తను లేడీస్ హాస్టల్ వార్డెన్‌లా వుంటానని వ్యాఖ్యానించి నాలుక్కరుచుకున్నారు. అసమానతలు, అత్యాచారాల పురుషాధిక్య సమాజంలో, అందులోనూ రంగుల రంగమైన సినిమా లోకంలో ఈ సమస్యలు సత్యమేనని అందరికీ తెలుసు. అనుభవాలతో సహా ఎందరో అభినేత్రులు చెప్పారు కూడా. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు పొమ్మని చెప్పడం వేరు, అసలు సమస్యే లేదని చెప్పడం వేరు కదా. సహజంగానే చిరంజీవిపై నటీమణులు నిరసన చెప్పాల్సి వచ్చింది. మరి ఏమైనా వివరణో సవరణో ఇస్తారో లేదో చూడాలిక.

రెహమాన్‌పైనా రాజకీయమేనా?

ఎ.ఆర్.రెహమాన్ అనగానే మనకు ఆస్కార్ తెచ్చిపెట్టిన జయహో



గీతం, కొత్త బాణీతో వందేమాతరం స్వర కల్పన గుర్తుకు వస్తాయి. కాశ్మీర్ ఉగ్రవాదం నేపథ్యంలో తీసిన 'రోజా' నుంచి వరుసగా గొప్ప చిత్రాలు మదిలో మెదులుతాయి. బ్రిటన్‌లో మకాం వేసి ప్రపంచ సంగీత వేదికపై సగర్వంగా భారత పతాకం ఎగరేస్తున్న సంగీత దిగ్గజం తను. అసలు మన దరిదాపులకు రాని ఆస్కార్లు రెండుసార్లు తెచ్చిపెట్టిన ముద్దుబిడ్డ. అలాంటి అరుదైన అంతర్జాతీయ ప్రతిభాశాలిని కూడా సంఘ పరివార్ మత రాజకీయం వదలిపెట్టడం లేదు. రెహమాన్ ఎక్కడో మాట్లాడుతూ భారత దేశంలో అధికార రాజకీయం మారాక తనకు అవకాశాలు కొంత తగ్గాయనే అభిప్రాయం యథాలాపంగా చెప్పారు. ఇందులో మత కోణం కూడా వుంటే వుండవచ్చున్నారు. దేశంలో పరిస్థితులు గమనిస్తున్న వారెవరికైనా ఈ మాటలు అర్థమవుతాయి. ఒక దశలో తమకు సరైన ఇల్లు అద్దెకు దొరకలేదని షబానా అజ్మీ వంటి నటీమణి చెప్పడం ఎవరికి తెలియదు? కానీ రెహమాన్ ఈ మాట అనడం దేశానికి ద్రోహమైనట్టు విరుచుకు పడ్డారు హిందూత్వ వాదులు. రకరకాల రూపాల్లో దాడి చేశారు. ఎందుకైనా మంచిదని ఆయన కూడా ఒకడుగు తగ్గి తాను ఎవరినీ అనడం లేదనీ, కొన్నిసార్లు తన మాటలు అపార్థం చేసుకోవచ్చని వివరణ కూడా ఇచ్చారు. అయినా ఈ దాడి మాత్రం తగ్గలేదు. రెహమాన్ వివరణ తర్వాత బిజెపి కి సన్నిహితంగా వుండే పరేష్ రావల్ వంటి నటులు సమర్థిస్తూ ప్రకటన చేశారు. కానీ హిందూత్వ ప్రతినిధులు మాత్రం కారాలు, మిరియాలు నూరుతూనే వున్నారు. వారికి తెలిసింది అదొక్కటే మరి. కానీ ఈ దాడి మాత్రం కొనసాగుతూనే వుంది. ఏమంటే రెహమాన్‌ను తప్పు పట్టడం ద్వారా తమ దేశభక్తి నిరూపించుకోవాలని కొందరి హడావుడి. రేపు ఈ పెద్ద మనుషులను కూడా పరివార్ ఏదో ఒక పాయింట్‌పై పట్టి పీడించకపోదు. మనం చూడకపోము! తన జీవితంలో ఎదురైన దాన్ని అతడు చెప్పాడే గాని ఎవరినీ అవమానించలేదు. 'సర్' తతంగంలో భాగంగా బెంగాల్‌లో నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌కు నోటీసు ఇవ్వడం కన్నా ఇదేమన్నా ఎక్కువా, ఆలోచిస్తే?

★

వార్తాపత్రికలను కాపాడుకుందాం

సందర్భం

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ పలకరిస్తుంది. మన దేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 1780 జనవరి 29న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేసింది.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరగకుండా 'వాచ్ డాగ్'లా పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం వార్తాపత్రికల కర్తవ్యం. తద్వారా నిత్యజీవితంలో ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగిఉన్నాయి.

డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్‌లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టులతో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టి కోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టివీ చానళ్ల 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన కచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి.

అయితే మనకు పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 'భారతీయ వార్తాపత్రికల దినోత్సవ' (జనవరి 29) వేదికగా పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుందాం. మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, సెల్: 9949700037

మీ రచనలను పంపాల్సిన మెయిల్ : editpageps@ gmail.com

ఆధార్ కొత్త యాప్ విడుదల

- మొబైల్ నంబర్ మార్పు సులభతరం

న్యూఢిల్లీ : భారతీయుల జీవితంలో ఆధార్ కేంద్రంగా మారింది. మొబైల్ ఫోన్ కనెక్షన్ పొందడం దగ్గర నుంచి పన్నులు చెల్లించడం, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం వరకూ ఆధార్ అవసరం పడుతుంది. ఇప్పటికే ఆధార్‌ను కోట్లాది మంది భారతీయులు ఆధార్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ ఈ కార్డు విషయంలో ప్రజలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉదాహరణకు ఆధార్ కార్డు పోగొట్టుకోవడం, చిరునామా, మొబైల్ నంబర్ మార్చుకోవడం వంటి సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యల్లో చాలా వాటిని పరిష్కరించే విధంగా ఆధార్ కొత్త యాప్‌ను ఉడాయ్ బుధవారం విడుదల చేసింది. ఈ కొత్త యాప్‌లో పొందుపర్చిన సౌకర్యాలను ఉడాయ్ వెల్లడించింది. ముఖ్యంగా ఆధార్ నంబర్ హోల్డర్లు తమ మొబైల్ నంబర్‌ను ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా అప్‌డేట్ చేసుకోవడానికి ఈ యాప్ వీలు కల్పిస్తుందని తెలిపింది. ఆధార్ జిరాక్స్‌లను ఇతరులతో పంచుకోవడం వల్ల వచ్చే సమస్యలను కొత్త యాప్‌లోని సెలెక్టివ్ షేర్ ఫీచర్‌తో పరిష్కరించుకోవచ్చునని తెలిపిం ది. అలాగే, పూర్తి భద్రత కోసం బయోమెట్రిక్స్ లాక్స్, ఫ్యామిలీ ప్రొఫైల్స్ ఆప్షన్ ద్వారా ఒకే ఫోన్‌లో బహుళ ఆధార ప్రొఫైల్స్‌ను నిర్వహిం చుకోవచ్చునని, ఆధార్ ముఖ ప్రామాణీకరను ఉపయోగించి మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకొవచ్చునని తెలిపారు. ఆఫ్‌లైన్ ధ్రువీకరణ ఆప్షన్ ద్వారా ఆధార్ కార్డు హోల్డర్లు తమ గుర్తింపును సురక్షితంగా, తక్షణమే ధ్రువీకరించుకోవచ్చునని ఉడాయ్ ప్రకటించింది.

చండీగఢ్‌లో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు

చండీగఢ్ : చండీగఢ్ నగరంలో బుధవారం ఉదయం 20కి పైగా స్కూళ్లకు ఇ - మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులొచ్చాయి. దీంతో పోలీసులు 26 స్కూళ్లలో విద్యార్థులను, ఉపాధ్యాయులను బయటకు పంపి పాఠశాలలను ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చండీగఢ్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) వివరాల ప్రకారం.. సెయింట్ కబీర్ పబ్లిక్ స్కూల్, వివేక్ హై స్కూల్, భవన్ విద్యాల, సేక్రెడ్ హర్ట్ స్కూల్, చిత్కార స్కూల్ సహ కనీసం 26 పాఠశాల లకు, పలు ప్రభుత్వ పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులు పాఠశాలలకు చేరుకుని ఉపాధ్యాయుల ను, విద్యార్థులను త్వరత్వరగా పాఠశాల నుంచి బయటకు పంపారు. త్వరగా తమ చిన్నారులను ఇళ్లకు తీసుకెళ్లమని పోలీసులు తల్లిదండ్రుల్ని కోరారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నిషేధిత భూముల్లో ఎంఎస్‌ఎంఇలు

(మొదటిపేజీ తరువాయి)

జాబితాలో ఉన్నందున పరిశ్రమలు పెట్టడానికి వీల్లేకుండా పోయింది. దర్శి మండలం చందలూరు వద్ద 50 ఎకరాల్లో 50 ప్లాట్లు అభివృద్ధి చేశారు. ఇక్కడా అదే సమస్య. తర్లుబాడు మండలం కలుజువ్వలపాడు పరిధిలో ఇటీవల పార్కును అభివృద్ధి చేశారు. 19.76 ఎకరాల్లో 50 ప్లాట్లు వేశారు. ఇది మార్కాపురం-ఒంగోలు ప్రధాన రహదారి పక్కనే ఉంది. ఈ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నందున పారిశ్రామికవేత్తలు ఎవరూ ప్లాట్లు కోసం దరఖాస్తు చేసుకోలేదని ఎపిఐఐసి అధికారులు చెబుతున్నారు. ఎంఎస్ఎంఇ పార్కులు నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అధికారులపై ఒత్తిళ్లు రావడంతో ఎక్కడ ఖాళీగా ఉంటే ఆ భూములను కేటాయించి మౌలిక సదుపాయాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అన్ని పార్కులూ నిషేధిత భూములో ఉండడంతో పరిశ్రమల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడే వివాదాలు ఉన్నందున భవిష్యత్తులోనూ ఇవి వెంటాడుతాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. వీటిని నిషేధిత భూముల జాబితా నుంచి తప్పించాలని కోరుతున్నారు.

నంద్యాలలో సిఐటియు రాష్ట్ర మహాసభ

(మొదటిపేజీ తరువాయి)

రూపొందిస్తామని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటూ వారిలో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.ఏసురత్నం, ఎ.నాగరాజు పాల్గొన్నారు.

యుజిసి కొత్త నిబంధనల్లో లోపాలను తక్షణమే సరిదిద్దాలి

- సిపిఎం డిమాండ్



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో తీసుకువచ్చామని కేంద్రం చెబుతున్న యుజిసి నిబంధనల్లో తీవ్రంగా వున్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ను సిపిఎం కోరింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వివక్షను పరిష్కరించేందుకు "సమానత్వ కమిటీ"ని ఏర్పాటు చేయాలని యుజిసికి అనుబంధంగా వున్న ఉన్నత విద్యా సంస్థలన్నింటినీ ఈ నిబంధనలు ఆదేశిస్తున్నాయి.

అటువంటి కమిటీని ఏర్పాటు చేయడమనేది సానుకూల చర్యే, కానీ దీని అమలును మాత్రం నిశితంగా దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అవసరం వుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ నిబంధనలను రాజ్యాంగంలోని 14వ అధికరణ నుండి రూపొందించారు. 2012 నాటి నిబంధనల మాదిరిగానే సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా తాజా నిబంధనలను తీసుకువ చ్చారు. అందువల్ల వీటిని సంపూర్ణంగా అమలు చేయాల్సి వుందని ఆ ప్రకటన పేర్కొంది. అయితే, ఈ నిబంధనలను కేవలం యూనివర్శిటీలకు, వాటి అనుబంధ కాలేజీలకు మాత్రమే పరిమితం చేశారు. ఐఐటిలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి కేంద్ర సంస్థల్లో మాత్రం అమలు కావు. తీవ్రమైన ఈ లోపాన్ని ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని, ఈ సంస్థలన్నింటికీ కూడా సమర్ధవంతమైన ఈక్విటీ యంత్రాంగాలను ఏర్పాటు చేయడం తప్పనిసరని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

విఫలమైన రెగ్యులేషన్స్..

వివక్షను సమగ్రమైన రీతిలో నిర్వచించడంలో కూడా రెగ్యులేషన్స్ విఫలమయ్యాయి. వివక్ష అనే భావనను తొలగించడంపైనే వారు ప్రధానంగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. తద్వారా ఉన్నత విద్యా సంస్థల్లోని వాస్తవికతలను మరుగున పెడుతున్నారు. విద్యార్థులు, ఫ్యాకల్టీలు ఎదుర్కొంటున్న అన్ని రూపాల్లోని వివక్షల గురించి తెలుసుకుని, నిర్వచించి, గుర్తించి, నిర్మూలించేందుకు యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని సిపిఎం ప్రకటనలో తెలిపింది. ఈక్విటీ కమిటీ ఏర్పాటును విద్యా సంస్థ అధిపతి ఇష్టాయిష్టాలకు వదిలిపెట్టరాదు. అందుకు బదులుగా కమిటీకి విశ్వసనీయత, జవాబుదారీతనం వుండేలా చూసేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన విద్యార్థి, ఫ్యాకల్టీ, బోధనయేతర సిబ్బంది ప్రతినిధులతో ఆ కమిటీని ఏర్పాటు చేయాలి.

అంబుడ్స్‌మన్‌ను నియమించాలి..

ఈక్విటీ కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చే అప్పీళ్ళను విచారించేందుకు ఒక అంబుడ్స్‌మన్‌ను నియమించాల్సిన అధికారాన్ని మాత్రం యుజిసి తనకు తానుగానే తీసుకుంది. రాష్ట్రాల అసెంబ్లీలు చేసిన చట్టాల కింద అనేక యూనివర్శిటీలు ఏర్పడినందున, అలాగే రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు దృష్టిలో వుంచుకుని అంబుడ్స్‌మన్‌ను నియమించే అధికారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలివేయాలి.

అకడమిక్ సిలబస్‌లో తిరోగమన, అశాస్త్రీయమైన అంశాలను ప్రవేశపెట్టడం ద్వారా బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం విద్యా రంగానికి మతం రంగును ఎక్కువగా పులుముతోంది. కుల వివక్షను చట్టబద్ధం చేసే, వర్ణ ప్రాతిపదిక, అణచివేత, దోపిడీ సామాజిక వ్యవస్థల గురించి గొప్పగా చెప్పే మనుస్మృతి వంటి పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం వల్ల కులం, లింగ ఆధారిత పక్షపాతాలు మరింత ఎక్కువవుతాయి. ప్రభుత్వం తక్షణమే ఇటువంటి అభ్యంతరకరమైన పాఠ్యాంశాలను సిలబస్ నుండి తొలగించాలి. విద్యా సంస్థల్లో కుల విభజనలను మరింత రెచ్చగొట్టేందుకు ఈ నిబంధనలను ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంస్థలు మరింత విచ్చలవిడిగా ఉపయోగించుకుంటున్నాయి. అటువంటి ప్రయత్నాలను ఆపేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. సమిష్టి ప్రయత్నాల ద్వారా మాత్రమే కుల వివక్షపై సమర్ధవంతంగా పోరాడగలమని అందువల్ల అందరూ ఐక్యంగా వుండాల్సిందిగా విద్యార్థులకు, విద్యా సంస్థలతో ముడిపడిన అందరికీ సిపిఎం విజ్ఞప్తి చేసింది.



కేంద్రమంత్రికి కార్మిక సంఘాల నిరసన

- లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

లేబర్‌కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని కేంద్ర కార్మిక శాఖ సహాయమంత్రి శోభకరంద్లాజేను కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. విజయవాడలోని ఒక హోటల్‌లో కేంద్ర మంత్రి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారన్న విషయం తెలుసుకున్న కార్మిక సంఘాలు ఆ హోటల్ ఎదుట మెరుపు నిరసనకు దిగాయి. కార్మిక సంఘాల నాయకులు నినాదాలు చేస్తూ హోటల్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు కార్మిక సంఘాల నాయకులకు మధ్య తోపులాట జరిగింది. అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చివెడతామని కార్మిక సంఘాల నేతలు పట్టుబట్టారు. దీనికి పోలీసులు అంగీకరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. లేబర్ కోడ్లలో కార్మికులకు ప్రయోజనం కలిగించే అంశం ఒక్కటీ లేదన్నారు. ఉంటే చూపించాలని సవల్ విసిరారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసమే లేబర్ కోడ్‌లను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. కేంద్రం అమలులోకి తెచ్చిన నష్టదాయక విధానాలకు రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపిలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 12 గంటలు పని చేయించుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చారన్నారు. లేబర్ కోడ్‌లను రైతులకు నష్టం కలిగించే విత్తన చట్టాన్ని, నష్టదాయకమైన ఉపాధి హామీ చట్ట సవరణను, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. కార్మికులు సాధించుకున్న హక్కులను చట్టాలను తుంగలోతొక్కి 4 లేబర్ కోడ్‌లను అమలు చేయడం సమంజసం కాదని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు కె.పోలారి మాట్లాడుతూ.. బ్రిటీష్ కాలంలోనే సాధించుకున్న హక్కులను, చట్టాలను నేటి బిజెపి ప్రభుత్వం కాలరాయడం దుర్మార్గమని తెలిపారు. ఎఐయుటియుసి రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ.. బిజెపికి వత్తాసు పలికే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వాల వలే పతనమవ్వడం ఖాయమన్నారు. ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ.. ఎటువంటి భద్రత లేకుండా కార్మికులకు వెట్టిచాకిరీ మిగిల్చారని, కార్పొరేట్‌లకు అనూకూలంగా బిజెపి ప్రభుత్వ నిర్ణయాలు బహిర్గతమయ్యాయని తెలిపారు. ఈ నిరసనలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నర్సింహారావు, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, ఏఐటియుసి నగర కార్యదర్శి ఆంజనేయులు, కార్యదర్శి సాంబశివరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఇఫ్టూ నాయకులు పద్మ, శ్రీను పాల్గొన్నారు.

వినువీధిలో విషాదాలు !

- హోమీ బాబా నుండి అజిత్ పవార్ వరకు పలువురు ప్రముఖుల దుర్మరణం

న్యూఢిల్లీ : వినువీధిలో జరిగే విమాన ప్రమాదాలు అరుదే అయినా అవి అనేకమంది ప్రముఖుల ప్రాణాలు బలిగొన్నాయి. మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన నేపథ్యంలో గత నాలుగు దశాబ్దాల్లో జరిగిన పలు విమాన ప్రమాదాలు వాటిల్లో మరణించిన ప్రముఖుల వివరాలు :

కమ్యూనికేషన్ లేక హోమీ బాబా మృతి

ప్రముఖ అణు భౌతిక శాస్త్రవేత్త, దేశ అణు కార్యక్రమానికి పితామహుడైన హోమీ జహంగీర్ బాబా కూడా విమాన ప్రమాదంలోనే కన్ను మూశారు. 1966 జనవరి 24న హోమీ బాబా ప్రయాణిస్తున్న విమానం స్విస్ ఆల్ప్స్ పర్వతాల్లో కుప్పకూలిపోయింది. జెనీవాలోని విమాన ట్రాఫిక్ కంట్రోల్ (ఎటిసి) అధికారులతో విమాన పైలట్లకు సరిగా కమ్యూనికేషన్ లేకపోవడం వల్లనే ఈ విమాన ప్రమాదం జరిగినట్లు తేల్చారు.

పాక్ దాడిలో

అంతకుముందు ఏడాది అంటే 1965లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంత్‌రాయ్ హెమతా కూడా ఇలాంటి దుర్ఘటనలోనే మృతిచెందారు. భారత్, పాకిస్తాన్ యుద్ధ సమయంలో పాకిస్తానీ యుద్ధ విమానాలు సరిహద్దుకు సమీపంలో మెహతా ప్రయాణిస్తున్న విమానాన్ని యుద్ధ విమానంగా పొరపాటుగా భావించి కూల్చివేశాయి.

1973లో కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి మోహన్ కుమార మంగళం మరణించారు. ఢిల్లీకి సమీపంలో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 440విమానం కూలిపోయిన ఘటనలో చనిపోయిన మంత్రి మృత దేహాన్ని పార్కర్ పెన్, హియరింగ్ ఎయిడ్ సాయంతోగుర్తించారు.

విన్యాసాలు చేస్తూ సంజయ్‌గాంధీ



1980 జూన్ 23న జరిగిన విమాన ప్రమాదంలో ఇందిరా గాంధీ కుమారుడు,. కాంగ్రెస్ నేత సంజయ్ గాంధీ మరణించారు. పైలట్‌గా శిక్షణ పొందిన సంజయ్ ఢిల్లీలో ఫ్లైయింగ్ క్లబ్‌కు చెందిన చిన్న విమానంతో విన్యాసాలు చేస్తుండగా అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోవడంతో జరిగిన ప్రమాదంలో కన్నుమూశారు.

విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా ఉత్తరప్రదేశ్‌లో చార్టర్డ్ విమానం కూలిన ఘటనలో మరణించారు. 2001 సెప్టెంబరు 30న యుపిలోని కాన్పూర్‌లో జరిగే ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా మధ్యలో వాతావరణం అనుకూలించకపోవడంలో ఒక్కసారిగా మొయిన్‌పురిలో విమానం కూలిపోయింది.

చెరువులో కూలి



2002 మార్చి 3న అప్పటి లోక్‌సభ స్పీకర్, తెలుగుదేశం నేత జిఎంసి బాలయోగి ఇలాగే విమాన ప్రమాదంలో కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరగా, కైకలూరు సమీపంలో చెరువులో హెలికాప్టర్ కూలిన ఘటనలో ప్రాణాలు కోల్పోయారు.

2004 ఏప్రిల్ 17న ప్రముఖ సినీ నటి సౌందర్య కూడా విమాన ప్రమాదంలోనే కన్నుమూశారు. బెంగళూరు నుండి కరీం నగర్‌కు ప్రైవేట్ విమానంలో బయలుదేరిన కొద్ది నిముషాల వ్యవధిలోనే సింగిల్ ఇంజన్ విమానం కూలిపోయింది. ఆమెతో సహా నలుగురు మరణించారు.

2005 మార్చి 31న హర్యానా విద్యుత్ మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఒ.పి.జిందాల్ విమాన ప్రమాదాలో మరణించారు. ఢిల్లీ నుండి చండీఘడ్‌కు బయలుదేరిన ఆయన విమానం యుపిలోని సహరాన్ పూర్‌లో కూలింది.

నల్లమల అడవుల్లో హెలికాప్టర్ కూలి వై.ఎస్.రాజశేఖర రెడ్డి మృతి



2009లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి నల్లమల అడవుల్లో హెలికాప్టర్ కూలి మరణించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన ప్రమాణిస్తున్న హెలికాప్టర్ దట్టంగా వున్న అడవుల్లో కుప్పకూలింది.

జనరల్ బిపిన్ రావత్‌తో సహా 13మంది

దేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ బిపిన్ రావత్ 2021 డిసెంబరు 8న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. తమిళనాడులోని కూనూర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో బిపిన్ రావత్, ఆయన భార్య, మరో 11మంది కన్నుమూశారు.

2011 ఏప్రిల్ 30న అప్పటి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డోర్జీ ఖాండూ, మరో నలుగురు హెలికాప్టర్ కూలిన ఘటనలో మరణించారు. హెలికాప్టర్‌పై నియంత్రణ కోల్పోవడమే కారణంగా భావించారు. తాజాగా గతేడాది అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతి చెందారు.

అమెరికా చర్యలతో మధ్యప్రాచ్యంలో అస్థిరత

- హెచ్చరించిన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్

టెహ్రాన్ : అమెరికా నుంచి పెరుగుతున్న సైనిక బెదిరింపుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో అస్థిరత తలెత్తే ప్రమాదం ఉన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయన సౌదీ అరేబియన్ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడి.. ప్రాంతీయ శాంతి, భద్రతలపై చర్చించారు. ఇరాన్‌పై దాడి చేసే అంశాన్ని అమెరికా పరిశీలిస్తున్నట్టు సంకేతాలు ఇస్తున్న సమయంలో.. యుఎస్ యుద్ధ నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను పంపింది. ఈ పరిణామాల నడుమ పెజెష్కియాన్ మాట్లాడుతూ... అమెరికా బెదిరింపులు ప్రాంత భద్రతను భంగపెట్టడానికే తప్ప మరేది సాధించవన్నారు. అవి అస్థిరతకే దారి తీస్తాయని చెప్పారు.ఆర్థిక ఆంక్షలు, బాహ్య జోక్యాలు ఇరాన్ ప్రజల ధైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయని ఆయన స్పష్టం చేశారు. వీరిద్దరి మధ్య సాగిన సంభాషణలో సౌదీ క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ కూడా ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి మద్దతుగా తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఇరాన్‌పై ఎలాంటి సైనిక దాడులకూ తమ గగనతలం, భూభాగాన్ని ఉపయోగించనివ్వబోమని సౌదీ స్పష్టం చేసింది. ఇస్లామిక్ దేశాల మధ్య ఐక్యత అవసరమనీ, వివాదాలు చర్చల ద్వారానే పరిష్కరించాలన్నదే తమ వైఖరని వివరించింది. కాగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై దాడి హెచ్చరికలు చేశారు. "ఇంకో భారీ నౌకాదళం ఇరాన్ వైపు వెళ్తోంది" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ తన అణుకార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేస్తుండగా.. ఒత్తిడిలో లొంగిపోవడం మరిన్ని ఒత్తిళ్లకే దారి తీస్తుందని ఇరాన్ నేతలు భావిస్తున్నట్టు విశ్లేషకులు చెప్తున్నారు.

అజిత్ పవార్ దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన మిడ్ సైజ్ బిజినెస్ జెట్ ఇది. గతంలో కూడా ఇదే మోడల్ విమానం వైజాగ్ నుండి ముంబయి వెళుతూ ముంబయి విమానాశ్రయంలో కుప్పకూలింది. అయితే ఆనాటి ఘటనలో ఎవరూ మరణించలేదు.

కాగా, మహారాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు సంతాపదినాలు ప్రకటించింది. పూర్తి అధికార లాంఛనాలతో గురువారం ఉదయం బారామతిలో అంత్యక్రియలు జరగనున్నాయి. సమాచారం తెలిసిన వెంటనే రామ్మోహన్ నాయుడు, పౌర విమానయా శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహల్ బయలుదేరి వెళ్ళారు. విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన ఘటనపై ప్రధాని, హోం మంత్రి సహా పలువురు నేతలు, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

రన్‌వే కనిపించడం లేదు

విమానం ల్యాండ్ కావడానికి రన్‌వే కనిపిస్తోందా అని ఎటిసి బారామతి పైలట్లను ప్రశ్నించగా తొలుత లేదని చెప్పారు. దాంతో విమానం కాసేపు గాల్లో చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత రెండోసారి రన్‌వే కనిపిస్తోందా అని అడిగేసరికి పైలట్లు సానుకూలంగా స్పందించారన్నారు. దాంతో ల్యాండింగ్‌కు అనుమతించారని మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అనుమతి ఇచ్చిన కాసేపటికే విమానం కుప్పకూలిందని చెప్పారు. ఇంకా వివరాలు రావాల్సి వుందని, పారదర్శకంగా, సమగ్రంగా దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

ఐదుసార్లు డిప్యూటీ సిఎంగా

కేవలం రెండున్నరేళ్ళ క్రితమే తన అంకుల్, ఎన్‌సిపి సుప్రీం నేత శరద్ పవార్ నుండి విడివడి బయటకు వచ్చిన అజిత్ పవార్ తన నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ కెరీర్‌లో అనేక కీలకమైన పదవులు నిర్వహించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద ఐదుసార్లు డిప్యూటీ ముఖ్యమంత్రిగా చేశారు. "ఏదో ఒకనాటికి ముఖ్యమంత్రిని అవుతాను, ఈరాష్ట్ర ప్రజల సంక్షేమానికి నా ఆలోచనలు, ప్రణాళికలన్నీ అమలు చేస్తాను.'అని అంటుండేవారు.

సంస్కరణల ఎక్స్‌ప్రెస్

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తిలో ప్రపంచంలోనే ఇండియా అగ్రస్థానంలో నిలిచింది. ఆక్వా, పాల ఉత్పత్తుల్లో ఇండియా ముందంజలో ఉంది' అని పేర్కొన్నారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని. యూరోపియన్ యూనియన్‌తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని కూడా రాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ ఒప్పందంతో భారత్‌కు ఎంతోమేలు జరుగుతుందని చెప్పారు. 'స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ దేశం దూసుకెళ్తోంది. దేశం పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇండియాను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం.. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్లో సైనికుల సత్తా చాటారు. ఇండియాపై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తరువాత దేశ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా ఇండియా దృష్టి సారించింది.'అని రాష్ట్రపతి చెప్పారు.

జిఆర్‌ఎఎంజి చట్టంపై ప్రతిపక్షాల ఆందోళన

జిఆర్‌ఎఎంజి చట్టంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు చేబూని తమ స్థానాల్లో నిల్చోని చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, జిఆర్‌ఎఎంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్లతో ప్రతిపక్ష సభ్యులు నినదించారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో గందరగోళం నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగంలో వాస్తవం, జవాబుదారీతనం లేదు: మల్లికార్జున్ ఖర్గే

రాష్ట్రపతి ప్రసంగంలో వాస్తవం, జవాబుదారీతనం లేదని రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. పేద ప్రజల గురించి ప్రసంగంలో నొక్కి చెప్పారని, కానీ వాస్తవానికి కోట్లాది మంది పేద ప్రజల జీవనోపాధికి ప్రధాన వనరు, పనిహక్కుకు హామీ ఇచ్చే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని విమర్శించారు.

కొత్తదేమీ లేదు: జాన్ బ్రిట్టాస్

రాష్ట్రపతి ప్రసంగంలో కొత్తదేమీ లేదని సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. కేంద్ర మంత్రివర్గం తయారు చేసిన ప్రతిని రాష్ట్రపతి చదివి వినిపించారన్నారు.

గతంలో చెప్పినవే రాష్ట్రపతితో చెప్పించారని తెలిపారు. దేశంలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు, మైనార్టీలు, విద్యార్థుల సమస్యలు, దేశ భద్రత, దేశ ఆర్థిక వ్యవస్థ, నిరుద్యోగం వంటి కీలక సమస్యలను రాష్ట్రపతి విస్మరించారన్నారు. పేదరికం తగ్గుదలకు కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చే, దాన్ని గొప్పగా చెప్పుకుంటునే, మరోవైపు పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

హెచ్-1బీ వీసా నియామకాలు ఆపేయండి

- ప్రభుత్వ వర్సిటీలు, సంస్థలకు టెక్సాస్ గవర్నర్ ఆదేశం

టెక్సాస్ : వచ్చే సంవత్సరం వరకూ హెచ్-1బీ వీసా నియామకాలను నిలిపివేయాలని అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ మంగళవారం యూనివర్సిటీలు, ప్రభుత్వ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి యాజమాన్యాలు హెచ్-1బీ వీసా పిటిషన్లను ఉపయోగించుకుంటాయి. టెక్సాస్ రాష్ట్రంలో వేలాది మంది హెచ్-1బీ వీసాదారులు నివసిస్తున్నారు. వీసా కార్యక్రమాన్ని ప్రక్షాళన చేయాలని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు గవర్నర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తక్కువ వేతనాలతో పనిచేసేందుకు అంగీకరించే విదేశీ ఉద్యోగులు ఈ వీసా కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటూ అమెరికన్ల ఉద్యోగావకాశాలను దెబ్బ తీస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

అయితే ప్రపంచంలోని వివిధ దేశాలలోని నిపుణులను ఆకర్షించేందుకు, వారికి నిర్దిష్ట విధులను అప్పగించేందుకు, ఆవిష్కరణలకు ఊతమిచ్చేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. 'రాష్ట్ర ప్రభుత్వం ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. పన్ను చెల్లింపులదారుల డాలర్లతో కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను ముందుగా టెక్సాస్ వాసులతోనే భర్తీ చేయాలి' అని అబ్బాట్ తన ఆదేశాలలో పేర్కొన్నారు. అబ్బాట్ తాజా ఆదేశాల నేపథ్యంలో...అమెరికాలో ఉద్యోగాలు చేయాలని ఉవ్విళ్లూరే విదేశీయులకు తీవ్ర ఆశాభంగం ఎదురైంది.

భూ కేటాయింపులే ప్రధానం

(మొదటిపేజీ తరువాయి)

పెంచింది. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో పెంచిన సుంకం వసూలు చేసే అంశంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్ట సవరణ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే వసూలు చేసినవాటికి చట్టబద్ధత రావడమే కాకుండా భవిష్యత్తులో గందరగోళం ఉండదని మంత్రి పార్థసారధి చెప్పారు. రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న 2.61లక్షల ఇళ్లను జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన రూ.4, 451కోట్లను హడ్కో నుంచి టిడ్కో రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ కల్పించిందన్నారు. పిఎంఎవై-1 కింద ఇళ్ళు, స్థలాలు కావాలని 10 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 7.50లక్షల వరకూ అర్హులుగా ఉండొచ్చని మంత్రిమండలి అభిప్రాయ పడినట్లు చెప్పారు. 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో పెన్షన్ పొందుతున్న తల్లిదండ్రులు ఇద్దరూ మరణిస్తే మైనర్‌పిల్లలకు పెన్షన్ అందించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 71.63లక్షల క్యూబిక్ మీటర్ల రాయికోసం 902 కొండను తవ్వేందుకు మెఘా కంపెనీకి అనుమతి ఇచ్చామన్నారు. ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ హడ్కో నుంచి రూ.900కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

అథ్లెట్ జ్యోతికి ప్రోత్సాహం

అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతి డిగ్రీ పూర్తిచేసిన తర్వాత అర్హతను బట్టి ప్రభుత్వంలో గ్రూప్-1హోదాలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు రూ.85లక్షల నగదు ప్రోత్సాహకం, విదేశీ శిక్షణ, ఆహారం, ఇతర అవసరాల కోసం రూ.43 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామన్నారు.

విద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు ఇలా...

విద్యుత్ ప్రాజెక్టుల కోసం 5975.64 ఎకరాలను 33 ఏళ్లపాటు ప్రభుత్వ, ప్రైవేట్ భూములను రిలయన్స్ కంపెనీకి, ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్‌కు అప్పగించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని మంత్రి పార్ధసారధి చెప్పారు. రిలయన్స్ కంపెనీ రాష్ట్రంలో 500 కంప్రెసడ్ బయోగ్యాస్(సిబిజి) ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి పార్థసారధి చెప్పారు. రోజుకు ఒక టన్ను సామర్థ్యం ప్లాంట్లకు న్యాపియర్ గ్రాస్ పెంచేందుకు 40 ఎకరాలు భూమి అవసరమని తెలిపారు. రిలయన్స్ కంపెనీ ప్రకాశం జిల్లాలో ఇప్పటికే స్థాపించిన ప్రాజెక్టుల కోసం కొనకమెట్లలో 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమి, పిసిపల్లి మండలం పెదైర్లపాడులో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏడాదికి రూ.15వేల చొప్పున 30 ఏళ్ల లీజు పద్ధతిలో కేటాయించేందుకు ఆమోదం. నెడ్‌కాప్ ద్వారా ఈ భూ బదలాయింపు జరుగుతుంది. సోలార్ ప్రాజెక్టుల కోసం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని తలారిచెరువు, అలూరు గ్రామాల్లో 2648.08 ఎకరాల ప్రభుత్వ భూమిని 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన ఎపి సోలార్‌పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించేందుకు ఆమోదించినట్లు చెప్పారు. 100 మెగావాట్ల అల్ట్రామెగా సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం అన్నమయ్య జిల్లాలోని తుముకుంట, వేలిగల్లు గ్రామాల్లో 1240.57 ఎకరాలు, నంద్యాల జిల్లా గాడివేములా మండలం గాని గ్రామంలో 542.27ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు అప్పగించేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

పోర్టులకు భూ కేటాయింపులు

నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్ట్ దక్షిణభాగంలో కంటైనర్ కాంప్లెక్స్, రైలు రోడ్డు కనెక్టివిటీ కోసం కొన్ని ద్వీపాలు అవసరమయ్యాయని, తెలిపారు. అటవీ భూమిని వాడుకున్నందుకు బదులుగా, జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న 'గయాలు' లేదా 'కొండపోరంబోకు' భూములను అటవీశాఖకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాపూరు మండలంలోని పంగిలిలో 216 ఎకరాలు, వరికుంటపాడులో 230 ఎకరాలు, కొండపురం మండలం తురుపు యొఱ్ఱబల్లి గ్రామంలోని 468.06 ఎకరాలు, సీతారామపురం మండలం దేవరాజు-సురయపల్లి గ్రామంలోని వివిధ సర్వే నెంబర్లలోని 55.82 ఎకరాలు, ఉదయగిరి మండలంలోని ఎల్‌పిఎంలో 87.97 ఎకరాలను అటవీశాఖకు బదిలీ చేశారు. రామాయపట్నం పోర్ట్ ఇండస్ట్రియల్ హబ్ కోసం గుడ్లూరు మండలం రావూరు, చెవురు గ్రామాల్లో 95.67 ఎకరాలను ఎపి మారిటైమ్ బోర్డుకు మార్కెట్ విలువ ప్రకారం కేటాయించేందుకు నిర్ణయం.

రాజకీయ పార్టీ కార్యాలయాలకు గరిష్టంగా 50 సెంట్లు

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాజకీయ పార్టీలు, లేదా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయ పార్టీలకు సొంత భూమి, భవనం లేకపోతే ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించేందుకు 2017 డిసెంబర్ 8వ తేదిన విడుదల చేసిన జివో 575ను సవరించారు. సవరణ ప్రకారం గతంలో గరిష్టంగా ఉన్న 0.30 ఎకరాలకు బదులుగా 0.50 ఎకరాలకు కేటాయించేందుకు అనుమతి. ఏడాదికి రూ.1000ల చొప్పున లీజుకుకు ఇచ్చేందుకు నిర్ణయం.

ఇతర భూ కేటాయింపులు

. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లి గ్రామంలో 6.09 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్, కేంద్రీయ విద్యాలయ స్కూల్‌ను సివిల్ సెక్టార్‌లో ఏర్పాటు చేసేందుకు ఉచితంగా భూ కేటాయింపు.

.కర్నూల్ జిల్లా యెమ్మిగనూర్ మండలం బనవాసి గ్రామంలో 77.37 ఎకరాల ప్రభుత్వ భూమిని మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఎపిఐఐసికి ఉచితంగా కేటాయింపు.

.అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, నందకోట గ్రామంలో 12.59 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్యూజ్‌మెంట్ థీమ్ పార్క్‌తో కూడిన ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం ఎపి పర్యాటక సంస్థకు బదిలీ చేసేందుకు ఆమోదం.

.గుంటూరులోని శిల్పారామానికి చెందిన 1.47 ఎకరాల భూమిని రఘురామ్ హ్యూమ్ పైప్స్ ప్రైవేట్ లిమిటేడ్‌కు అప్పగించేందుకు నిర్ణయం. .చిత్తూరు జిల్లా పలమనేరులోని లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన 33 ఎకరాల భూమిని శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ నుంచి పలమనేరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి బదిలీ చేసేందుకు నిర్ణయం. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీని స్థాపించేందుకు పరిహారం మొత్తం చెల్లించాలని నిర్ణయం. .ద్వారక తిరుమలలో 2 ఎకరాల భూమిని సాయిబాబా ఆలయ అభివృద్ధికోసం కోచర్లకోట లలితమ్మ రూ.60లక్షలకు కేటాయింపు.

.విశాఖపట్నంలో యెండాడ గ్రామంలో 9.04 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్‌లోని ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఎఐజి) ఆస్పత్రి ఛైర్మన్‌కు మార్కెట్ విలువ లేదా ఎకరానికి రూ.5కోట్లకు సాధారణ షరతులకు లోబడి కేటాయింపు.



ఐద్వా అఖిల భారత అధ్యక్షులు పికె.శ్రీమతి

సమరశీల విస్తృత ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

- ఐద్వా 14వ అఖిల భారత మహాసభ పిలుపు
- మనువాద భావజాల విస్తరణను అడ్డుకోవాలి
- అందరికీ విద్య, వైద్యం, సమానపనికి సమాన వేతనం నినాదంతో ముందుకెళ్తాం : కొనినిక ఘోష్
- ప్రతి మహిళ కదిలిరావాలి : పికె శ్రీమతి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

దేశంలో మనువాద భావజాల వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రజాస్వామ్య శక్తులతో కలిసి సమరశీల విస్తృత ఐక్య పోరాటాలకు మహిళలు కదిలిరావాలని ఐద్వా 14వ అఖిల భారత మహాసభ పిలుపునిచ్చింది. అందరికీ విద్య, వైద్యం, సమానపనికి సమాన వేతనం నినాదంతో ముందుకెళ్లామని తీర్మానించింది. ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఆర్‌టిసి కల్యాణ మండపంలో స్ఫూర్తివంతంగా ప్రారంభమైన ఐద్వా మహాసభ నూతన కమిటీ ఎన్నికతో బుధవారం ముగిసింది. చివరి రోజు బుధవారం మహాసభలో ప్రతినిధి ప్రాచి హతివలేకర్ క్రెడెన్షియల్ నివేదిక సమర్పించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అఖిల భారత నూతన కమిటీని ఐద్వా తాజా మాజీ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రకటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసంగించారు. మనువాద భావజాల వ్యాప్తి విస్తరిస్తోన్న నేపథ్యంలో మహిళలపై దాడులు, అణచివేత పెరిగిందని నూతన ప్రధాన కార్యదర్శి కొనినిక ఘోష్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తీసుకురావడాన్ని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని, రైతాంగ చట్టాలను మార్చడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమ్మెలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ మీడియాను ఆర్ఎస్ఎస్ నియంత్రిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కీలక బాధ్యులుగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారిని జొప్పిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా అంటేనే సర్వమతసమ్మేళనం, భిన్నత్వంలో ఏకత్వం అని ఉదహరించారు. రాజకీయ, ఆర్థిక, మత విషయాల పరంగా మహిళపై జరుగుతున్న అణచివేత పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందని, ప్రజల హక్కులపై దాడులు తీవ్రతరమయ్యాయని వివరించారు. న్యాయవ్యవస్థలోనూ రాజకీయ జోక్యం పెరిగిపోయిందన్నారు. ఇలాంటి తరుణంలో లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశంలో పోరాటాలు తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అందరికీ విద్య, వైద్యం అందివ్వాలి... సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అనే నినాదాలతో బలమైన పోరాటాలు రూపొందిస్తామన్నారు. తెబాగ, పునప్ర-వాయలార్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగుతామని ప్రకటించారు.



సభలో మాట్లాడుతున్న కొనినిక ఘోష్

భవిష్యత్తు తరాల మెరుగైన జీవితం కోసం నేటి మహిళలు పోరుబాటలో నడవాలని ఐద్వా అఖిల భారత అధ్యక్షులు పికె.శ్రీమతి టీచర్ పిలుపునిచ్చారు. 'మన పూర్వీకుల పోరాటాల ఫలితంగా గతంలో కన్నా కొంత మెరుగైన జీవితం అనుభవిస్తున్నాం. మన పిల్లలకు ఇంతకన్నా మెరుగైన జీవితాన్ని ఇచ్చేందుకు నేటి మహిళలు హక్కుల కోసం బిగ్గరగా గొంతెత్తాలి' అని పిలుపునిచ్చారు. ఐద్వా ఆవిర్భావం నుంచి అనేక పోరాటాలు చేసిందని వివరించారు. అంకితభావం, ఐక్యతతో సాగిన పోరాటాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం లింగ సమానత్వ వైఖరితో ముందుకెళ్తోందని తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళల జీవించే హక్కును మనువాద శక్తులు హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవించే హక్కుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, నివాస హక్కుల కోసం భవిష్యత్తులో పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేయగలిగినప్పుడు, ఇతర రాష్ట్రాలు ఎందుకు చేయలేవని ప్రశ్నించారు. హక్కుల సాధన విషయంలో మహిళలు గట్టిగా గళం విప్పాలన్నారు.

ఇది క్లిష్ట సమయం : మరియం ధావలే

దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, ముఖ్యంగా మహిళలు అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని ఐద్వా తాజా మాజీ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వారిని అణగదొక్కబడుతున్న తీరును వివరించారు. మరోవైపు కమ్యూనల్, మనువాదం పేరుతో మహిళలపై దాడులు పెరిగిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో బలమైన పోరాటాలు రావాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ప్రస్తుతం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న పికె.శ్రీమతి, కనినిక ఘోష్ బోస్ పోరాటాల్లో అనుభవం ఉన్నవాళ్లని, కొత్త టీమ్‌తో వాళ్ల ఐద్వాను మరింత ముందుకు తీసుకెళ్తారని అన్నారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఐద్వా అఖిల భారత మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మహాసభ విజయవంతమయ్యేందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహాసభ విజయవంతానికి మొత్తం 450 మంది వలంటీర్లతో 23 కమిటీలు పనిచేశాయన్నారు. బలమైన మహిళా ఉద్యమాలకు 14వ మహాసభ మహిళల్లో స్ఫూర్తి నింపిందని తెలిపారు.

హక్కులిస్తే సరే.... లేదంటే లాక్కుంటాం...

విశ్రమించే ప్రసక్తే లేదు : కొనినిక ఘోష్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

'చట్టపరంగా మహిళలకు వచ్చే హక్కులిస్తే తీసుకుంటాం. లేదంటే లాక్కుంటాం. విశ్రమించే ప్రసక్తే లేదు. తుదికంటా పోరాడతాం' అని ఐద్వా అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికై కొనినిక ఘోష్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా బుధవారం మహాసభ మీడియా సెంటర్‌లో ఐద్వా అఖిల భారత అధ్యక్షులు పికె.శ్రీమతి, కోశాధికారి తపసి ప్రహరాజ్, ఉపాధ్యక్షులు మరియం ధావలే, ఐద్వా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మితో కలిసి మీడియా ఆమె సమావేశంలో మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మనువాదాన్ని తిరస్కరిస్తూ, మహిళల హక్కుల కోసం ముందుకెళ్లే విషయంలో మహాసభలో చర్చించినట్టు కనినిక ఘోష్ బోస్ తెలిపారు. పేదల, దళితుల, ఆదివాసీల, అణగారిన వర్గాల హక్కులను కార్పొరేట్లు, మతోన్మాదులు, బిజెపి ప్రభుత్వం అదే పనిగా హరిస్తున్నట్లు వివరించారు. అన్ని రకాల హింసల్లో ప్రధాన బాధితులుగా మహిళలే సమిధలవుతున్నారని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదాని, అంబానిల ప్రభుత్వమే తప్ప, ప్రజల ప్రభుత్వం కాదని వివరించారు. మైక్రో ఫైనాన్స్ వేధింపులకు మహిళలు, ముఖ్యంగా అణగారిన వర్గాల మహిళలు ఎక్కువగా గురవుతున్నారని తెలిపారు. కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు దోచిపెడుతూ పేద మహిళలకు బ్యాంకులు రుణాలివ్వలేని విధంగా నూతన పాలసీని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. దేశంలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో జనాభాలో సగమున్న మహిళలకు మిగిలిన ఏకైక మార్గం పోరాటమేనని స్పష్టం చేశారు. వామపక్షాల సహకారంతో యుపిఎ-1 ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఇది పేద మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.

మరియం ధావలే మాట్లాడుతూ మనువాద భావజాలంతో మోడీ ప్రభుత్వం చట్టాలను మారుస్తోందని వివరించారు. మహిళలకు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే హక్కును హరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో శరవేగంగా మారుతున్న పరిణామాల నేపథ్యంలో ఐద్వా మహాసభలో సామ్రాజ్యవాద ప్రభావం, అసంఘటిత రంగంలో హక్కులు దక్కని మహిళలు, పెరిగిపోతున్న సైబర్ క్రైమ్స్, స్మార్ట్ సిటీలో ప్రజలకు దక్కని సౌకర్యాలు, కులం, జెండర్ ఐడెంటిటీపై మహాసభలో చర్చించినట్లు తెలిపారు. మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహాసభ విజయవంతానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మైక్రో ఫైనాన్స్ మహిళలను కబళిస్తోంది

- ఎపిలో ఉపాధి సమస్య తీవ్రంగా ఉంది
- మద్యం, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఐద్వా క్షేత్రస్థాయి ఉద్యమాలు
- 'ప్రజాశక్తి'తో ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి



ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

స్లో పాయిజన్‌లా మైక్రో ఫైనాన్స్ మహిళలను, కుటుంబాలను కబళిస్తోందని ఐద్వా నెల్లూరు జిల్లా కార్యదర్శి, తాజాగా ఎన్నికైన కేంద్ర కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సమస్య నానాటికీ పెరుగుతోందన్నారు. మైనార్టీ మహిళల్లో గృహహింస విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను మింగేస్తున్న మద్యం, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఐద్వా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణతో ముందుకెళుతోందని చెప్పారు. 1990లో సారా ఉద్యమం ద్వారా ఐద్వాలో చేరిన మస్తాన్ బి... అంచెలంచెలుగా ఎదిగి హైదరాబాద్‌లో జరిగిన ఐద్వా అఖిల భారత 14వ మహాసభకు ప్రతినిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి సమస్య తీవ్రంగా ఉందని మస్తాన్‌బి చెప్పారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సరైన ఉపాధి అవకాశాలు లేక కుటుంబాలు గడపలేని పరిస్థితి ఉందన్నారు. డిగ్రీలు చదివిన యవత కూడా రోజువారీ కూలి పనులకు వెళ్తోందని చెప్పారు. డ్వాక్రా సంఘాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్న ప్రభుత్వం... డ్వాక్రా మహిళలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వివరించారు. మహిళా సంఘాలకు రుణాల విషయంలో బ్యాంకుల కొర్రీలతో మహిళలు మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్ విచ్చలవిడితనం పెరిగిందని, ప్రభుత్వమే వాటిని పెంచిపోషించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. డ్రగ్స్, మద్యానికి వ్యతిరేకంగా ఐద్వా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తోందని తెలిపారు. యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి అమ్మకాలను అడ్డుకున్నందుకు గత ఏడాది నవంబర్ 28న నెల్లూరులో డివైఎఫ్ఐ కార్యకర్త పెంచలయ్యను గూండాలు నరికి చంపారని ఆమె గుర్తుచేశారు. కరేడు భూ పోరాటంలో పాల్గొన్న మహిళలను జైలుకు పంపారని, కొడవలూరు మండలంలో కూడా మహిళలపై నిర్బంధం విధించారని చెప్పారు. మైనార్టీ మహిళల్లో గృహహింస పెరిగిందన్నారు. అయినా, హక్కుల కోసం గురకా తీసి బయటకు వచ్చే మహిళల సంఖ్య కూడా పెరుగుతోందని మస్తాన్‌బి వివరించారు.

ఇయు ఒప్పందాలతో నష్టం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

న్యూఢిల్లీ వేదికగా భారత్, యూరోపియన్ యూనియన్ (ఇయు) మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం భారతదేశంలోని వ్యవసాయం, ఆటో మొబైల్ తదితర రంగాలను పూర్తిగా దివాళా తీయించే చర్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. భారత దేశ ఉత్పత్తులకు నష్టం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఈయు ఒప్పందం రద్దు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా యూరోపియన్ దేశంతో మంతనాలు జరిపి చేసుకున్న ఇయు ఒప్పందం దేశీయ ఉత్పత్తులను నాశనం చేస్తోందన్నారు.

ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై పన్నులను రద్దు చేస్తే దేశంలో తయారయ్యే ఉత్పత్తుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న దేశంపై ఇలాంటి నిర్ణయాలు రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వివరించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ఈ పరిస్థితుల్లో యూరప్ దేశాల నుంచి పన్నులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటే దేశీయ వ్యవసాయం పూర్తిగా నష్టపోతుందని తెలిపారు. ఇప్పటికే మన వ్యవసాయ రంగంలోకి చొరబడేందుకు అమెరికా కంపెనీలు అనేక రకాల ఒత్తిళ్లు చేస్తున్నాయని, పత్తి పైన ఉన్న సుంకాన్ని ఇప్పటికే కేంద్రం తగ్గించిందన్నారు. బిజెపి ప్రభుత్వం కలలుకంటున్న ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే వ్యవసాయం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దివాళా తీయడమా? అని ప్రశ్నించారు. దేశీయ ఉత్పత్తులకు నష్టం వాటిల్లేలా ఈ ఒప్పందాలు ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో పార్లమెంటులో దేశ ప్రజలకు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈయు ఒప్పందంపై కేంద్రం మరోసారి పునరాలోచించి, దీనిని రద్దు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సి.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు జిఎల్.నరసింహులు, జంగాలపల్లి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శనలో పాల్గొన్న వి.రాంభూపాల్, నాయకులు

ఐద్వా మహాసభలో 7 కమిషన్ పేపర్లు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో చివరి రోజు బుధవారం ఉదయం సెషన్‌లో ఆయా రాష్ట్రాల ప్రతినిధులు చర్చలు జరిపి ఏడు ప్రధాన అంశాలపై కమిషన్ పేపర్లను ప్రవేశపెట్టారు. మహిళలు - సామ్రాజ్యవాదంపై ఢిల్లీ డెలిగేట్ మైమున, మహిళా చట్టాలపై మనువాద భావజాలం-ప్రభావం అనే అంశంపై సుప్రీంకోర్టు న్యాయవాది కీర్తి సింగ్, కులం, లింగ అసమానతలు-హిందూత్వం-కొత్త సవాళ్లు అంశంపై సెంట్రల్ ప్రతినిధి రాంపరి, 21వ శతాబ్దంలో అనధికారిక మహిళా కార్మికులు అంశంపై సెంట్రల్ ప్రతినిధి అర్చనా ప్రసాద్, పట్టణీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌పై ఢిల్లీ డెలిగేట్ ఆశా శర్మ, క్రీడలు-మహిళలు అంశంపై సెంట్రల్ డెలిగేట్ మంజీత్ రాథీ, డిజిటల్ ప్రపంచంలో మహిళలు-సైబర్ నేరాల పెరుగుదల అంశంపై కేరళ ప్రతినిధి పి.సతీదేవి కమిషన్ పేపర్ సమర్పించారు.



సాల్మన్ కుటుంబీకులను అడిగి వివరాలు సేకరిస్తున్న ఎస్‌సి కమిషన్ బృందం

సాల్మన్ హత్య కేసులో ఎస్‌సి కమిషన్ విచారణ

- ఇరు కుటుంబాలను కలిసి వివరాల సేకరణ

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో మంద సాల్మన్ హత్యపై నిజనిర్ధారణ కోసం ఐదుగురితో కూడిన ఎస్‌సి కమిషన్ విచారణ చేపట్టింది. స్థానిక పరిస్థితులు, హత్య జరిగిన ప్రదేశాన్ని బుధవారం వారు పరిశీలించారు. సాల్మన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి హత్య జరిగిన తీరు, ఇతర పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హత్య కేసులో నిందితునిగా ఉన్న పేతురు కుటుంబ సభ్యులను కూడా కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిడుగురాళ్లలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. పిన్నెల్లి గ్రామంలోని పరిస్థితులను పరిశీలించామని, సాల్మన్ మృతికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్నామని చెప్పారు.

వివరాలను ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్ దృష్టికి తీసుకెళ్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఎస్‌సి కమిషన్, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నిజనిర్ధారణ కమిషన్‌లో సభ్యులుగా శ్రీవతి బాబు, మేకల బిక్షం, ఎన్‌టి రామాంజనమ్మ, రావాడ సీతారామయ్య, గౌతమ్ రాజు ఉన్నారు.

నమ్మించి మోసగించాడు

పోలీసులు ఫిర్యాదు స్వీకరించకపోవడంతో వీడియోలు రిలీజ్

మీడియా ఎదుట ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తనను పెళ్లి చేసుకుంటానని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నమ్మించి మోసం చేశాడని...చివరికి ఒంటరిగా మిగిలిపోయానని బాధితురాలు వాపోయారు. పోలీసులను సైతం ఆశ్రయించానని అయితే అక్కడ తనకు న్యాయం జరగలేదని చెప్పారు. తిరుపతి ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే కంప్లైంట్ తీసుకోలేదని, ఇప్పటికీ తిరుపతి పోలీసులు ఫిర్యాదు స్వీకరించలేదన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ...అటు భర్తకు, పిల్లవాడికి దూరమయ్యానని, ఇలా తనను ఒంటరిని చేసి నమ్మించి మోసం చేసినందుకు వీడియోలను రిలీజ్ చేసినట్లు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనను వేధించిన వీడియోలు, బెదిరిస్తున్న వీడియోలు తన వద్ద ఉన్నాయని వాటిని కోర్టులో సబ్మిట్ చేస్తానని చెప్పారు. తొలుత ఎమ్మెల్యేకు టెలిగ్రామ్‌లో మెసేజ్ చేశానని... ఆ తర్వాత రెండు రోజులు ఫోన్‌లో మాట్లాడానని బాధితురాలు తెలిపారు. ఆ తర్వాత న్యూడ్ ఫోటోలు పంపించమని అడిగారని అందుకు ఒప్పుకోకపోవడంతో నీ ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్ అన్నీ తన చేతిలోనే ఉంటాయని బెదిరించారని వాపోయారు. తనను ఇంటికి వచ్చి వాహనంలో తీసుకు వెళ్లేవారని చెప్పారు. తనను బలవంతంగా అనుభవించాడని, 'నేను, నా బాబు మాత్రమే ఉండడం ఆయనకు ఆసరాగా అయ్యిందని... బలవంతపు రిలేషన్ షిప్ ఎందుకని ప్రశ్నిస్తే బెదిరించారు' అని ఆరోపించారు. గర్భం వస్తే తీయించుకోమని చెప్పగా అందుకు తాను నిరాకరిస్తే ఒక రోజు రాత్రి తన ఇంటికి వచ్చి తీవ్రంగా కొట్టారని, తప్పని పరిస్థితుల్లో అబార్షన్‌కు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మొదటి అబార్షన్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఫ్రెండ్ ద్వారా జరిగిందని, సెకండ్, థర్డ్ అబార్షన్లు సంజీవని హాస్పటల్‌లో చేయించారని తెలిపారు. ఈ విషయం తన భర్తకు తెలియడంతో ఆయన వచ్చి తన బాబును తీసుకెళ్లిపోయారని, చివరికి తాను ఒంటరిగా మిగిలిపోయానని చెప్పారు. తాను రూ.25 కోట్లు డబ్బులు డిమాండ్ చేయలేదని, డిమాండ్ చేసినట్లు ఒకవేళ ఆడియో రికార్డులు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపించాలని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌పై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ : జనసేన

రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మీడియాలో ఓ మహిళ చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ఈ మేరకు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించినట్లు జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి హరిప్రసాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కమిటీలో టి శివశంకర్, తంబళ్లపల్లి రమాదేవి, టిసి వరుణ్ ఉన్నారన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఏడు రోజుల్లోగా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలన్నారు. ఆరోపణలపై కమిటీ విచారణ చేసి, పార్టీకి నివేదికను ఇస్తుందని తెలిపారు. నివేదిక పరిశీలన చేసి తుది నిర్ణయం వెలువడే వరకు ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.37-1-413(16),Ram Nagar, 9th Lane,Ongole-523001,A.P State, Ph. 08592-236055, and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.37-1-413 (16),Ram Nagar,9th Lane,Ongole -523001, Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. APTEL/2013/62701